RNI APTEL / 2006 / 17980
POSTAL REGD.NO. VSP - 142 / 2015-2017

# క్రైస్తవనాడు

ఎడిటర్ : వై.కనకరాజు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
PUBLISHED FROM VISAKHAPATNAM
₹ : 5
CHRISTAVANAADU
TELUGU FORTNIGHTLY | REGD. NEWS PAPER
Call : 9346960601, 9866113513
సంపుటి : 11 సంచిక : 20 2017 జూన్ 1-15 పేజీలు : 8
దేవుని వాక్యమే సత్యము.. సకలాశీర్వాదాలకు కారణం. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు' కు ఆయుధం. అందుకు దేవునికి స్తోత్రము. సత్యవాక్య పోరాటంలో 11 వ, సంవత్సరం
CHRISTAVANAADU, P B NO. : 2, ADARSHNAGAR, VISAKHAPATNAM - 530 040. WhatsApp : 8333012184
● www.christavanaadu.weebly.com ● www.christavanaadu.com ● www.facebook.com/christavanaadu
● christavanaadu@gmail.com ● christavanadu@gmail.com ● christavanaadu1@yahoo.co.in


**Living Word Theological College**

*Admissions are in progress*

Contact for more information and for prospectus at office :
# 101, YMCA Complex,
S.D. Road
Sec'bad - 3. T.S.
040-27804433



Director : Dr.Dhana Raju Kota




దైవత్వాన్ని గూర్చి లోకాన అనేక తర్క వితర్కాలను మనం వింటుంటాం. దేవుని ఉనికిని గూర్చి ఒక్కొక్కరు ఒకోలా చెబుతుంటారు. ఎవరి సిద్ధాంతాలను వారు ఆచరిస్తూ వాటిని అనేకులకు బోధిస్తుంటారు. ఎవరేమి బోధించినా... అత్యధిక శాతం వారు మాత్రం తమ పాపాలు పోవాలంటే దేవునికి బలి ఇవ్వాలనే నమ్మిక గలవారిగానే కనబడ్తారు. తమ తమ స్తోమతలను బట్టి పక్షులనుండి జంతువుల వరకు అనేకరకాల జీవులను బలియిస్తుంటారు. ఆయా బలుల ద్వారా అప్పటి వరకు తాము చేసిన పాపాలు తుడిచి పెట్టుకుపోతాయనే నమ్ముతారు. దీన్ని గూర్చి లోకంలో గల అనేక గ్రంథాల్లో వ్రాయబడినట్లును చూడగలం. చరిత్రలోను బలులను గూర్చి చదవగలం. క్రైస్తవులు దేవుని గ్రంథంగా నమ్మే బైబిల్లోను బలులను గూర్చి వ్రాయబడింది. యేసుక్రీస్తుకు ముందున్న తరమువారు తమ పాపాలను పోగొట్టుకొనేందుకు దేవునికి బలులు అర్పించినట్లు బైబిల్లోను చూడగలం. కొన్ని లేఖనాల భావము సంపూర్ణంగా గ్రహిస్తే దేవుని ఉద్దేశ్యం అర్థమై ఎవరికైనా ఆశ్చర్యం కల్గిస్తుంది. లేఖనాలను గ్రహించే క్రైస్తవులు సంభ్రమాశ్చార్యాల్లో మునిగిపోతారన్నది నిర్వివాదాంశం. 2 లో



ప్రయత్నంలో ఉంది ఆనందం ఫలితంలో కాదు.
-డా.గరికపాటి నరసింహాచార్యులు



తగ్గింపు మన మాటల్లోనే కాదు జీవితంలో కనబడాలి.
- చార్లెస్ పి.జాకబ్
విజయవాడ




చిత్తశుద్ధి లేనిదే లక్ష్య సిద్ధి కుదరదు. అతి చంచలమైన దృష్టిని అదుపులో పెట్టినప్పుడే ఏకాగ్రత లభిస్తుంది.
- ఎన్టీఆర్
'దానవీరశూరకర్ణ' చిత్రంలో



యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (రాంనగర్, హైద్రాబాద్) వ్యవస్థాపకులు, క్రీస్తునందు సహోదరి **డా.జాయ్ చెరియన్ గారు** తమ సేవా జీవితంలో 25 ఏండ్లు ముగించుకొని దిగ్విజయంగా ముందుకు సాగుతున్నారు. ఎందరికో మాదిరిని చూపే జీవనంతో సంఘంలో, సమాజంలో మంచి సాక్ష్యాన్ని కలిగున్నారు. తమ సేవా జీవితంలో జరిగిన అనేక సంభవాలను వరుసగా ప్రతి మంగళవారం సంఘంలో అందరితో పంచుకుంటూ బలపరుస్తున్నారు. ఈ సందర్భాన వారికి మా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాము. - సేవకులు, విశ్వాసులు. (తెలుగు రాష్ట్రాలు)

క్రీస్తునందు సహోదరి జాయ్ చెరియన్ గారి 25 ఏండ్ల సేవా జీవితంలో ముఖ్య ఘట్టాలు "ప్రత్యేక పేజీల్లో" 'క్రైస్తవనాడు' జులై పేవరులో చోటుచేసుకోనున్నాయి. చదవండి.. చదివించండి. అందుక్కారణం - యధార్థంగా సేవలో వాడబడుతున్న వారిని దేవుడేవిధంగా వాడుకుంటారోనన్నది తెలుసుకునేందుకు, తమ సేవలను మలచుకొనేందుకు మిగతా వారికి అదో అవకాశం కాగలదన్న అనేకుల కోరికే! - ఎడిటర్.

## బైబిల్ చదువుతోబాటు ఆంధ్రా యూనివర్సిటి బిఎ డిగ్రి!



మరనాత వేదపాఠశాల (విశాఖ) వారు బైబిల్ విద్యతోబాటు బిఎ చదివే అవకాశాన్ని విద్యార్థులకు కల్పిస్తున్నారు. బైబిల్ (బిటిహెచ్) డిగ్రీతోబాటు విశాఖలోనున్న ఆంధ్రాయూనివర్సిటీవారి బిఎ డిగ్రి పొందే అవకాశాన్ని కల్పిస్తున్నందుకు విశాఖ పరిసరజిల్లాల క్రైస్తవులు సంతోషపడుతున్నారు. విద్యార్థుల ఉన్నత చదువులకై సహాయసహకారాలు అందించేందుకు తానెల్లప్పుడూ సిద్ధం అన్న సాక్ష్యం కలిగున్న రెవ.శిరిపురపు సైలస్ ప్రకాష్ తర్ఫీదులో విద్యార్థులు శిక్షణ నొందుట వారి భావిజీవితానికెంతో మేలుకరంగా ఉంటుందన్న అభిప్రాయాన్నీ వ్యక్తం చేస్తున్నారు.

రెవ.శిరిపురపు సైలస్ ప్రకాష్

## GOOD NEWS

*For those who wants to study MBBS (MD) in Abroad*

***Course :*** 5 1/2 Years

***University tuition fee:*** Rs.17,30,000
(can be paid on installments)

***Admission Letters, visa, medical, embassy, ministry of external affairs documentation works and Flight Ticket:*** Rs. 1,00,000

*Scholarship will be given for merit students.*

Consultancy service charges Rs. 50,000 only

*Please contact for immediate Admission and more details:*
+91 9866 060 731, 9963700488, 7680866877

ADVT.

## వంట మనిషి (కుక్) కావలెను

విజయనగరం జిల్లా ఎస్.కోట దరినున్న చారిటబుల్ క్రిస్టియన్ ఆర్గనైజేషన్‌లో సుమారు 25 మందికి వంటచేయుటకు కుక్ కావలెను.
ఆడ, మగ లేక ఫ్యామిలీ అయినా పర్వాలేదు.

వసతి క్యాంపస్‌లోనే ఉచితంగా కల్పించబడును

సంప్రదించండి : సాయంత్రం 4గం॥ నుంచి 6గం॥ వరకు 9502133318
లేదా
ఉదయం 8గం॥ నుంచి సాయంత్రం 6గం॥వరకు 7989592266



విశాఖలో సమాధుల దొడ్డిని ఉద్యానవనంలా మార్చింది..
పురాతన సమాధుల దొడ్డుల్ని తిరిగి స్వాధీనంలోకి తెచ్చుకుంది..
వాటికి నూతనరూపు కల్పిస్తోంది.. అందుకై అనేక
ఒడుదుడుకుల్ని ధీటుగా ఎదుర్కొంది.. రెవ.జార్జి చీడి గారు..
మరియు వారిటీమంతటికీ మా అభినందనలు.
- విశాఖ క్రైస్తవులు

సేవా జీవనంలో అనేకులు బలపడే అవకాశాన్నిచ్చే రెవ.జార్జి చీడి గారి జీవిత సాక్ష్యాన్ని 'క్రైస్తవనాడు' త్వరలో ప్రచురించనుంది - ఎడిటర్.

సామర్థ్యాన్ని వాడుకుంటేనే... రెవ.టి.ఎ.ప్రభుకిరణ్ 2లో
యాత్రికుని ప్రయాణం - బిషప్ ఎం.ఎ.పాల్ 4లో
ఎ.ఆర్.స్టీవెన్‌సన్ సువార్త సంగీత పండుగలు 5 లో
పిరికితనము - రెవ.డా.జాయ్ చెరియన్ 7 లో
ప్రపంచ ప్రార్థనా దినం 8లో


తెరారాధన(?)లతో తెలుగు రాష్ట్రాల్ని ముంచెత్తుతున్న బోధకులు...

**భ్రష్టులా లేక కాపర్లా?!**

(రాబోవు 'క్రైస్తవనాడు'ల్లో)

**బైబిల్ ( BIBLE ) అని అంటున్నారు అనేకులు! ఈ పిలుపు తప్పుకాదా?!**
(వివరణ తదుపరి 'క్రైస్తవనాడు'లో)

**భార్యను విడిచినవాడు క్రైస్తవుడే కాడు!**
విశ్వాసులూ ! మీ బోధకుని పరిస్థితేంటి?!
వాక్యానుసార వివరణ తదుపరి 'క్రైస్తవనాడు'ల్లో -బ్రదర్ వైకెయార్




**(మొదటిపేజీ తరువాయి )** ఎందుకంటే క్రైస్తవుల్లో అనేకులు లేఖన మర్మాలు అర్థంకానివారిగానే ఉండుట చూడగలం. దానిక్కారణం... మూస బోధలే! ఆయా బోధకులకు అలవాటు పడి లేఖనాలను సంపూర్ణంగా గ్రహించేందుకు వారు లేఖనాలను పరిశోధించక పోవుటయే! అందుకు తగిన వివరణ ఈ శీర్షికకు అంతగా అవసరం లేదని భావిస్తూ 'దేవుని గొర్రెపిల్ల'ను గూర్చి తెలుసుకుంటూ ముందుకు సాగుదామా మరి!

బైబిల్లో మన ప్రభువైన యేసుక్రీస్తుని గూర్చి 'దేవుని గొర్రెపిల్ల' అని వ్రాయబడిన లేఖనాన్ని పైన మీరు చదివారు. దేవునికి గొర్రె పిల్ల అవసరమా? లేక దేవునికి గొర్రెపిల్ల ఉందా? ఉంటే ఎందుకుంది? దాంతో దేవుడేమి చేయదలచుకున్నారు? యిత్యాది ప్రశ్నలనేకం ఉదయించక మానవు. ఆయా ప్రశ్నలకు సమాధానము బైబిలు ప్రకారం తెల్సుకొంటుంటే... మానవులను తమ పాపాలనుండి విముక్తుల్ని చేయుటకు, వారి మరణాంతరం తనయొద్దకు వారిని తిరిగి చేర్చుకొనుటకు దేవుడింత ప్రణాళికను ఏర్పరచారాయని ఆశ్చర్యపోవుట ఖాయం. అందువల్ల అది తెలుసుకున్న వారెవరైనా హృదయ పూర్వకంగా దేవునికి చేతులు జోడించక మానరు. **(మిగతా రాబోవు పేపర్లో)**

## 'క్రైస్తవనాడు'పై వాట్సప్ గ్రూప్‌లోనూ కువిమర్శలు చేస్తున్న..

# ఓఫీర్ శిష్యులు (ఓఫిరిస్టులు)

◆ **బ్రదర్ వైకెయార్! నేనూ విశాఖవాసినే నీ గురించి తెలుసంటారు ఒక ఓఫిరిస్టు. ఆయనకు తెలిసిందేంటో చెప్పట్లేదు!**

◆ 'క్రైస్తవనాడు'లో ప్రచురించబడుతున్న మా రాతలెట్టివో మా జీవితాలు అట్టివే అని ప్రకటిస్తూనే ఉన్నాం. మేమలా ప్రకటించుకొనుటకు కారణం - బ్రతికున్న ప్రతిదినం మమ్మల్ని బాగుచేసే వాక్యాన్ని నేర్చుకుంటూ దాన్ని అనుసరించుటకు ప్రయత్నించుటయే. అలా ప్రయత్నించేవారందర్నీ లోకంలో తనకు మంచి సాక్ష్యులుగా మార్చగల తండ్రియైన దేవున్ని, ప్రభువైన యేసుక్రీస్తుని కలిగుండుటయే.

◆ **మరోకరు పత్రికను మూసుకోవాల్సి వస్తుందంటారు**

◆ 'క్రైస్తవనాడు' మూసుకోవాల్సి వస్తుందన్న పోస్ట్ ఓ ఓఫిరిస్ట్ పెట్టారు. 'క్రైస్తవనాడు' మూయబడలేదు. ఏ సమయాన ఆ పోస్ట్ చేసారో గాని, కాలాలు సమయాలు తన స్వాధీనమందుంచుకున్న తండ్రియైన దేవుడు 'క్రైస్తవనాడు' పక్షంవహించారని, అందువల్ల ఎన్నో ఎండ్లగా ఓ క్రైస్తవ టివి చానల్లో వస్తున్న ఓఫీర్ ప్రసంగాలే ఆగిపోయాయన్నది పోస్ట్‌లను ఫాలో చదివినవారి చర్చ!

◆ **ఇంకొకరు పత్రికకు జ్ఞానం లేదంటూనే.. సగం సత్యాన్నే చెబుతుందంటారు**

◆ జ్ఞానమే లేనివారు సగం సత్యాన్ని ఎలా చెప్పగలరో ఓఫిరిస్టులకే ఎరుక.

◆ గ్రూప్‌లో వాళ్లకు వాళ్లే కితాబిచ్చుకుంటుంటారేగాని 'క్రైస్తవనాడు'లో ప్రచురించబడిన వాటికే సరైన సమాధానాలు వాక్యానుసారంగా ఇవ్వలేకున్నారు.. ఇవ్వలేరన్నది అనేకుల చర్చల సారాంశం.

◆ 'క్రైస్తవనాడు'లో ప్రచురించబడిన అంశాలు దేవుని ఉద్దేశాలకు భిన్నంగా ఉన్నాయని నిరూపించగలిగే వాక్యరుజువులు చూపలేకపోతున్నారు ◆ వారు ఆ యా అంశాలు ఖండిస్తాయని భ్రమపడుతూ ఖండనకు ఏమాత్రం పనికిరాని వాక్యాలను ఉటంకిస్తున్నారు. కాని, అవేవీ మేము రాసిన వివరణలు తప్పనుటకు సరిపోవన్నది ఆ మాత్రం ఈ మాత్రం బైబిలును శ్రద్ధగా నేర్చుకొంటున్న వారికే ఇట్టే తెలిసిపోతాయి. కాని, ఎన్నో ఏళ్లుగా 'జ్ఞానం' మాకే తెలుసంటూ మిగతా వారిని చులకన చేసే ఓఫిరిస్టులకు మార్గదర్శి అయిన ఓఫీరు కూడా ఆ వాక్యాలనే ఆ యా అంశాలకు సంబంధించి తన ప్రసంగాల్లో చెప్పేవారు. అందువల్ల ఇప్పటికీ ఓఫిరిస్టులు ఆ వాక్యాలనే 'క్రైస్తవనాడు'లో రాతల్ని తప్పుపట్టేందుకు చూపుతున్నారు. అంతకు మించి వారు ఎరుగరన్నది ఈ సంగతులనుబట్టి ఎవరికైనా సులువుగానే అర్థమౌతుంది.

ఆ వివరణలేంటో.. వాటిని ఖండిస్తూ ఓఫీరిస్టులిచ్చిన వాక్య భావాలేంటో.. తెలుపుతాం.. వీలును బట్టి తెలుపుతూనే ఉంటాం!

**'క్రైస్తవనాడు'లో రాతలే ఓఫీర్‌ను చర్చకు సిద్ధం చేసాయి**

ఇన్నాళ్లూ ఎవరేమన్నా ఉలుకూ పలుకూ లేకుండా ఊరుకున్న ఓఫీరు గత మూడు నెలల నుంచీ స్పందించుటకు కారణం 'క్రైస్తవనాడు'లో ప్రచురించబడిన రాతలే అని తెలుగురాష్ట్రాల్లో క్రైస్తవులనేకులు భావిస్తున్నారు. గతంలో 'క్రైస్తవనాడు'లో ప్రచురించబడిన ఆర్టికల్‌నుబట్టి వారి టివి ప్రోగ్రాంలో స్పందించారు ఓఫీర్. రాయబడిన వాటినిబట్టి అందు పుట్టా సురేంద్రబాబును విమర్శిస్తూ 'క్రైస్తవనాడు'పై కువిమర్శ చేసారు. తుదకు తిట్లదండకంతో కదంతొక్కారు. అక్కడ్నుంచి మొదలు ఇప్పటివరకు 'క్రైస్తవనాడు' రాతలపై కువిమర్శ చేస్తున్నారేగాని వాక్యానుసారం అవి తప్పని నిరూపించలేకుండుట వారికే చెల్లింది. 'క్రైస్తవనాడు' రాతల్నిబట్టి ఎవరెటువంటి కువిమర్శలు చేసినా వాటిని ఎదుర్కొనగల దైవజ్ఞానాన్ని పుష్కలంగా కలిగినవారం కాబట్టి అటువంటివాటికి మేము వెరువం. మేమలా వివరించగలుగుతున్నామంటే అందుక్కారణం - యేసే మా గురువు. ఆయనే మా రక్షకులు, పోషకులు, మమ్మల్ని నడిపేవారు. ఆయనకే కృతజ్ఞులం. అందుకు దేవునికి స్తోత్రము. యేసుక్రీస్తు 'సువార్త సంపూర్ణంగా' ఉన్న పరిశుద్ధ గ్రంథమే మాకు ప్రామాణికం. మరేగ్రంథ సంగతులనుబట్టి యేసుక్రీస్తును ప్రకటించే అవసరం పరిశుద్ధ గ్రంథాన్ని బట్టి దైవజ్ఞానం కలిగినవారికుండదు, ఉండాల్సిన అవసరం లేదన్నది ఎరుగుకుండుట కడుశోచనీయం అంటున్నారు వాక్యంలో పట్టున్నవారు. ఇంతకాలం మా రాతల్ని, మమ్మల్ని ఎరిగినవారిస్తున్న సాక్ష్యాన్ని నిలబెట్టుకొనేందుకే అహర్నిశలు శ్రమిస్తుంటాం. మా రాతలెట్టివో మా జీవితాలట్టివే అని గతంలోనూ 'క్రైస్తవనాడు'లో ప్రచురించాం. దాన్నే మళ్లీ ఈ సందర్భంలోనూ మరోసారి గుర్తుచేస్తున్నాం - **బ్రదర్ వైకెయార్.**



రెవ.టి.ఎ.ప్రభుకిరణ్
హైద్రాబాద్

దేవుడే అనుగ్రహిస్తే ఎడారిలో కూడా సెలయేళ్ళు ప్రవహిస్తాయి. మట్టి కుప్పలు మాణాక్యాలు అవుతాయి. దేవుడు తన ప్రజలకు వాగ్దానంగా అనుగ్రహించిన ఇశ్రాయేలు దేశం విషయంలో అదే జరిగింది. ఈజిప్టు, జోర్డాన్, లెబనాన్, సిరియా వంటి అతి పెద్ద ఎడారి దేశాలనడుమ అతి చిన్నదేశమైన మరో ఎడారి ప్రాంతం ఇశ్రాయేల్. ఇది ప్రపంచపటంలో అసలు కనిపించదు. అయితే చుట్టూ ఉన్న ఎడారిదేశాలు ఇంకా ఎడారుల్లాగే ఉండగా ఇశ్రాయేల్ మాత్రం ఎంతో అభివృద్ధి చెంది ఈ రోజున సంపన్న దేశాల సరసన నిలబడగలిగింది. అక్కడి ప్రతి అంగుళం చరిత్ర భరితం. ప్రతి అడుగూ ప్రపంచంలోని మూడు ప్రధాన మతాల పునాదిరాళ్ల మయం. ఇదెలా సాధ్యమైంది? నా ప్రజలకు నేనివ్వబోయేది పాలు, తేనెలు ప్రవహిస్తూ సకల దేశాలకు ఆభరణంలా ఉన్న దేశమని ప్రభువు ముందే చెప్పారు (యెహే.20:6). కాని నిజానికి ప్రభువు వారికిచ్చేటప్పటికి అదికూడా చుట్టూ ఉన్న దేశాల్లాగే రాళ్లు, రప్పలు, ముళ్ల తుప్పలు, ఎటుచూసినా ఇసుక తిన్నెలు కలిగిన ఎడారి దేశమే. కాని అలాంటి నిరుపయోగకరమైన భూమిని కూడా పాలు తేనెలు ప్రవహించే సుసంపన్నమైన దేశంగా మార్చుకోగలిగిన శక్తి సామర్థ్యాలు, తెలివితేటల్ని దేవుడు తన ఇశ్రాయేలు ప్రజలకు అనుగ్రహించాడు. వాటిని వారు వాడుకున్నారు కూడా! దేవుడు మనకెప్పుడూ ఆశీర్వాదాల్ని 'రెడిమేడ్'గా అనుగ్రహించడు. మన చేతుల్లో ఉన్న మట్టినే బంగారంగా మార్చుకోగలిగిన సామర్థ్యాన్ని ఆయన మనకిస్తాడు.

# సామర్థ్యాన్ని వాడుకుంటేనే ఆశీర్వాదం పొందుతారు


దేవుడు సోమరితనాన్ని ఏవగించుకుంటాడు (మత్తయి 25:26). ఎందుకంటే స్వయంగా దేవుడే నిరంతర శ్రమజీవి (కీర్తన 121:3). తనలాగే తన బిడ్డలూ ఉండాలని ఆయన కోరుకుంటాడు. తెలివితక్కువ తనంతో వ్యర్థమైపోయిన జీవితాలకంటే సోమరితనంతో ఛిద్రమయిపోయిన జీవితాలే ఈ లోకంలో ఎక్కువ.

దేవుడు పక్షపాతి కాడని, ఆయన మనందరికీ సమానమైన తెలివితేటలు, అవకాశాలను అనుగ్రహిస్తాడని దేవుని వాక్యంలో చెబుతోంది. విశ్వాసులకు, ముఖ్యంగా దేవుని పరిచర్యలో ఉన్న సేవకులకు సోమరితనం ఒక శాపంలాంటిది. మన కుటుంబాలు, జీవితాలు రాళ్లు, రప్పలతో ఇసుక తిన్నెలతో నిండి ఉన్న ఎడారి లాంటివే అయినా వాటిని ఆశీర్వాదకరంగా మార్చుకొనే శక్తిని కూడా ప్రభువే మనచేతుల్లో ఉంచాడు. అందుకు అవసరమైన ప్రతి సహాయాన్నీ అందించడానికి ప్రభువు సంసిద్ధంగా ఉన్నాడు. ముందుగా జీవితాన్ని నిరర్థకం చేసుకొని ఆ తర్వాత అందుకు కారణాలు వెతకడమే సోమరితనం.

సంఘాన్ని, కుటుంబాన్ని, జీవితాన్ని స్వసక్తితో, దేవుని సాయంతో అభివృద్ధి చేసుకోలేని సోమరివాడు 'పరాన్నభోక్త'గా మారుతాడు. చుట్టూ ఉన్నవారిని తన స్వార్థం కోసం, తన ప్రయోజనాల కోసం ఒకరి మీదికి మరొకరిని ఉసికొల్పుతాడు. ఇది మరీ ప్రమాదకరమైన విషయం.

తనను తాను బాగుపర్చుకోలేక అమాయకులైన వారిని ఒకరికొకర్ని శత్రువులను చేసి పబ్బం గడుపుకొనే సోమరిపోతులైన వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని ప్రభువే పలుమార్లు హెచ్చరించాడు. కష్టపడి ఎంత ఎత్తుకైనా ఎదగడానికి ప్రభువు మనల్ని వెన్నంటి ఉంటాడు. అదే ఆయన అభిమతం కూడా.

**హిందూ ధర్మాచార్య ప్రతిష్ఠాన్ వారితో జరగబోయే డిబేట్‌కు నియమనిబంధనలు ఏర్పాటుచేసుకొనేందుకు స్వామీజీలతో రంజిత్ ఓఫీర్ చర్చ జరిపారు. ఆ చర్చలో ఆయన మాట్లాడిన మాటల్లోగల డొల్లతనమనండి లేక బేలతనమనండి ఆ వీడియో చూచేవారికి అది స్పష్టంగా కన్పించిందని వాటిని చూసినవారు చర్చించు కుంటున్నారు. ఆ వీడియోను ఏదో గొప్ప సాధించినట్లు ఓఫీర్‌కు సంబంధించినవారే అప్‌లోడ్ చేసారు. ఆ వివరాలు రాబోవు 'క్రైస్తవనాడు'ల్లో. 'క్రైస్తవనాడు'ల్లో వస్తున్న ఇటువంటి అనేక అంశాలపై ఎవరికి ఏ అభ్యంతరాలున్నా, అవి తప్పనిపించినా ఆ యా వివరాలు తెలియజేస్తూ రాసి పంపగలరు.**



**పరిశుద్ధాత్మ అంటే పావురమా?!** పరిశుద్ధాత్మున్ని 'పావురము' గా అనగా ఓ 'పక్షి' గా మార్చిన పూర్వతరం వారికి, దాన్నే 'గుడ్డి' గా అనుసరిస్తూ ఇప్పటికీ చెబుతూ, టివిల్లో చూపుతున్న వారిని ఏమనగలం? బైబిల్లో "నా సేవకుని కంటే 'గుడ్డివాడెవడు' అని దేవుడన్నట్లు" మనం అనగలం! అవునా? కాదా?!

**యేసు కు సాదృశ్యం ఇదా?!** సిలువ రూపాన చెక్క ముళ్ల కిరీటంలా చక్రం, దానికో చున్నీలా కన్పడే వస్త్రం అందంగా కన్పడొచ్చు. కన్పడినంత మాత్రాన అవి క్రీస్తుకు సాదృశ్యం కాదు. సారూప్యాలు అసలేకావు. యేసుని స్ఫురణకు తెచ్చే మానవరూపం ఆ సిలువనే చెక్కపై లేకుంటే దానికి విలువేంటన్నది బైబిల్లో పట్టున్నవారి మాట. అలా చూపుతూ బోధించు వారికి అది తెలిసేదెన్నడో?



# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



## వెతకాల్సింది దేవున్నే

దేవున్నెరిగామని, నిజదేవుని సేవకులం మేమేనని గొప్పగా చెప్పుకొను వారెందరో మనకు కన్పడుతుంటారు. దేవుని పేరున అనేక విధాల ధనసంపాదనలో ఫలించి కూర్చుకొని 'పోయే' వారెందర్నో కూడా చూస్తునేఉన్నాం. దేవుని పేరున సమకూరిందేదైనా అది దేవుడిచ్చిన 'దానం' అని గుర్తించాలి. దేవుడు యజమానియైతే ఆయన ఇచ్చువాటితో ఆయనకొరకు పనిచెయ్యాలి. వాటితో తమకిష్టమైనవి, అంతకు ముందు తమ బ్రతుకుల్లో పొందలేమనుకున్నవైన ఆస్తులు, వస్తువాహనాదులు కొనుక్కొని విలాసాలు వెలగబెట్టుట ఎంత వరకు న్యాయం? ఆలోచించాలి! అలాంటి వారిని వాక్యమెరిగినవారు, సేవాతత్పరులు ఏమంటున్నారంటే.... ఇస్కరియోతుయుదాలతో సమానులట! అవును, ముమ్మాటికి వారు – దేవునితోనే సహవాసం చేసి ఆయనతో చెలికాడా అని పిలిపించుకొన్న ఇస్కరియోతుయూదా లాంటివారేనట!! సేవలో అట్టి వారెప్పుడూ ఉంటూనే ఉంటారని చెప్తుంటారు. ప్రియసేవకులూ, విశ్వాసులూ మీరైనా, నేనైనా అలా ఉండకూడదనే నా ఆశ. ఎవరైనా దేవుని వెతక్కుండా ఆస్తులు వెతుకుతూ సంపాదించుకొంటూ 'పోతే'! అట్టివారు దేవుని దృష్టిలో 'అవివేకులే'నంటుంది వాక్యం. వివేకులైతే ఏమీలేని తమను ఇంతగొప్పగా లోకానికి చూపిన దేవుని శక్తిని జీవితాంతం వరకు పొందుతూ, ఆ శక్తితోనే అనేకులను దేవుని మార్గానికి నడపాలి అని భావిస్తారు. అందుకై వారికి దేవుడేమిచ్చినా వాటిని ఆస్తులుగా మార్చుకొంటూ 'పోక', దేవునికోసం ఆయన చేయమన్న పరిచర్యలకోసం ఖర్చుపెడ్తారు. అట్టివారు నిరంతరం వెదికేది దేవుని సన్నిధే సుమా! అదే వారికాశీర్వాదం. ఈ కోవకు చెందిన వారు ప్రతి తరంలోను ఉంటూనే ఉంటారు. కాబట్టే దేవుని ప్రణాళిక భూమిపై నెరవేరుతూనే ఉంది.. ఉంటుంది. దైవచిత్తాన్ని అమలు చేయుటకు మనల్ని ఎంచుకొన్న దేవునికి కృతజ్ఞులమై ఉండాలి. నమ్మకస్తులంగా బ్రతకాలి. మన బ్రతుకుకాలమంతా దేవున్ని ఆయన వాక్యము ద్వారానే వెతకాలి. తద్వారా అనేకులకు మనము ఆశీర్వాదకారకులమవ్వాలి. మనమట్టి వివేకం కలిగి దేవున్ని లేఖనాల్లో వెతుకుతుంటే.... ఆయన మనల్ని వెతుకుతుంటారని అదే లేఖనం చెప్పుట ఆశ్చర్యంగా లేదూ?! ఆయన దృష్టి మనపై ఆ విధంగా పడితే మన బ్రతుకులెంత ధన్యమౌతాయో కదా! ఆలోచించండి!!

**యెహోవా క్రియలు గొప్పవి. 'వాటియందు' 'ఇష్టము' గలవారందరు 'వాటిని' విచారించుదురు ★**

ప్రియులారా మనకేమి ఇష్టంగా ఉన్నాయో ఓ సారి పరీక్షించుకుందాం! బ్రతికినంతకాలం పరీక్షించుకుంటూనే ఉందాం. అంతకుముందే దేవుని 'క్రియలంటే ఎంటో' లేఖనాల ప్రకారం మాత్రమే ఎరగాలి! అందుకు నిరంతరం పరిశుద్ధ గ్రంథాన్ని చదివి ధ్యానిస్తుండాల్సిందే! ఏమంటారు? – **ప్రేమతో, బ్రదర్ వై.కనకరాజు.**

**(ఇది మునుపటిదే. పాఠకుల కోరికపై కొద్దిపాటి మార్పులతో మరోసారి ఇవ్వడమైనది!)**

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి"

**గమనిక** అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్

**CHRISTAVANAADU**
**Andhra Bank**
***Current A/C* : 13 96 111 00 00 00 52**
IFS Code : ANDB0001396
Adarsha Nagar Branch, Visakhapatnam

**Y.DHANA RAJU**
**State Bank of India**
**S/B A/c No.: 34513409917**
IFS Code : SBIN0010602
Vishalakshi Nagar, Visakhapatnam

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**

చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9346960601 / 9866113513 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగవోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న పరిశుద్ధ గ్రంథ వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు!



రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

## దేవుని జ్ఞానం – మానవ విజ్ఞానం

హోలీ బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

బ్రదర్ వై.లీలా రవిరాజు



**నీవు నన్ను కలుగజేసిన విధము చూడగా భయమును ఆశ్చర్యమును నాకు పుట్టుచున్నవి ★**

దేవుడు నరులను పుట్టించడంలో ఎంతో ప్రణాళిక ఉందని పై లేఖనం ద్వారా మనం గ్రహించాలి. దావీదును దేవుడు కలుగజేసిన విధము చూడగా మొదట ఆయనకు భయం కలిగిందని చెప్తున్నారు. భయపడాల్సిన అవసరం ఎందుకు వచ్చింది? దావీదు గారు వ్రాసిన ఈ మాట అపట్లో చాలా మందికి అర్థం కాకపోవచ్చు? టెక్నాలజీపరంగా అంత అభివృద్ధి లేని కాలంలో దేవుడు దావీదు గారి ద్వారా ఈ మాటలను వ్రాయించారు. నేటి ఆధునిక యుగంలో టెక్నాలజీ పరంగా మనమెంతో ముందంజలో ఉన్నామని భావిస్తుంటాం. అప్పట్లో వ్రాయించిన ఆ మాట మనకు అర్థమయ్యే విధంగా ఇప్పటి టెక్నాలజీ కొంత దోహదపడుతుంది. దేవుని వారసులంగా దైవజ్ఞానాన్ని ఎరిగేందుకు ఎప్పటికప్పుడు దేవుడే మనుష్యులకు జ్ఞానాన్ని ఇస్తుంటారు. ఈ విషయం బైబిలునుబట్టి మనం నమ్ముతున్నాం.

**మీలో ఎవనికైనను జ్ఞానము కొదువగా ఉన్నయెడల అతడు దేవుని అడుగవలెను, అప్పుడది అతనికి అనుగ్రహింపబడును. ఆయన 'ఎవనిని' గద్దింపక 'అందరికిని' ధారాళముగా దయచేయువాడు. ★**

పై లేఖనాన్ని బట్టి మనుష్యుల్లో ఎవరైనా సరే తరతమ బేధంలేకుండా దేవుని యొద్దనుండి జ్ఞానాన్ని పొందగలరని గ్రహించాలి. ఆ జ్ఞానం ద్వారానే ఎటువంటి టెక్నాలజీయైనా పుట్టుకొస్తుందని నమ్మాలి. నూతనంగా ఏదైనా ఆవిష్కరణ చేసినవారు దేవుని నమ్మినవారే. ఆ టెక్నాలజీని నిరతరం అభివృద్ధి పరుస్తున్న అనేకమంది శాస్త్రవేత్తల్లో ఎక్కువ శాతం వారు దేవుని నమ్మినవారే. ప్రతి మనిషి కూడా ఈలోకంలో జన్మించేది దేవుని జౌనత్యాన్ని బయలుపర్చాడానికే. గాని అనేకమంది తమకున్న స్వాతంత్ర్యత వల్ల తప్పు త్రోవలో వెళ్తూ నశించిపోవుట చూస్తున్నాం. దేవుడు నరుని స్వాతంత్రుని గానే చేసారు. ఒక మరమనిషిలా చేయలేదు. దేవుడిచ్చిన స్వాతంత్ర్యన్ని దుర్వినియోగం చేసుకొనుట తగదు సుమా! మన జన్మను గురించి ఆలోచిస్తే.. మనిషి తల్లి గర్భంలో రూపింపబడే విధానం నేడు టి.వి.లో గ్రాఫిక్స్ ద్వారా చూడగల్గుతున్నాం. తండ్రి నుండి తల్లిలోకి విడుదలయ్యే కొన్ని కోట్ల కణాలలో (ఇప్పటికీ లెక్క సంపూర్తిగా తెలియదు) నుండి కేవలం ఒకటి మాత్రమే తల్లి అండంతో ఫలదీకరణం చెందుతుందని చెప్తున్నారు. మిగిలిన అన్ని కణాలు నేలరాలిపోతాయి! ఆ ఒక్క కణం కూడా మిగిలిన వాటితో ఎంతో పోటీపడుతూ ముందుకు దూసుకొనిపోయి తల్లి గర్భంలో చేరుతుంది. ఎదైతే ముందు తల్లి అండంలోకి వెలుతుందో ఆ కణమే ఒక నీవు, ఒక నేను. తల్లి అండంలో ప్రవేశించే కణాలకంటే నేలరాలిపోయే కణాలే ఎక్కువని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అందువల్లే దావీదుకి భయము ఆశ్చర్యము ఎందుకు పుట్టాయో ఈ వివరణ బట్టి అర్థం చేసుకోగలరు కదా! అన్ని కోట్ల కణాల్లో మనమనే కణమునే ఎందుకు దేవుడు తల్లి అండంలోకి ప్రవేశపెట్టారు? ఆలోచిస్తుంటే ఆశ్చర్యంగానే ఉంటుంది. అదే దేవుని ప్రణాళిక. ఎవరు ఏ కాలంలో రావాలో ఆ కాలంలోనే వారిని దేవుడు పంపుతాడు. ఎందుకంటే ఆయన మాత్రమే భవిష్యత్తు ఎరిగిన దేవుడు. మనిషి దేవుని అవసరం నిమిత్తం కలిగాడని గ్రహించాలి. ఆ అవసరతేంటో గుర్తించాలి. దేవుని ప్రణాళిక లేకపోతే ఏ పని జరగదని బైబిలు చదివిన అనేకులకు ఎరుకే.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

**ఎందుకు?! :**

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 237. Ambedkar Nagar, Old Police Station Center,
Nr. TIC Point, Arilova, Visakhapatnam - 530 040.
Andhra Pradesh State, INDIA.
Call : 9346960601, 9866113513

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Telangana State, INDIA. Call : 9346960601

# యాత్రికుని ప్రయాణం

మానవ జీవితం వికసించిన పువ్వువంటిదని, నీటి బుడగ వంటిదని, నీడలాంటిదని ఒక కథను పోలినదని, అది ఒక యాత్ర అని రకరకాలుగా చెప్పుకోవడం మనము వింటూ ఉంటాము; నిజమే. అయితే ఈ భూమిమీద పుట్టిన ప్రతి మానవుడు ఒక దినాన చేరవేసిన గమ్యాన్ని సృష్టికర్త నిర్ణయించాడు. అదే జీవముగల దేవుని నివాసస్థలమైన "సీయోను". అదే నిత్యరాజ్యం. కొందరు యాత్ర ప్రారంభించి వైఫల్యం చెందుతున్నారు. కారణము ఏమిటంటే దేవుడు తమకు సిద్ధపరచిన గమ్యమును గూర్చి తెలియకపోవుట, తెలిసినా దానిని గూర్చిన నిరీక్షణ లేకపోవుటయే.


బిషప్.ఎం.ఎ.పాల్

పరిశుద్ధ గ్రంథములో ఒక వ్యక్తి 120వ కీర్తనలో యాత్ర ప్రారంభించి 134వ కీర్తనలో స్తుతి ఆరాధన యోధుడైన దావీదును జ్ఞాపకం చేసుకుంటున్నాడు. అతని యాత్ర ప్రారంభ దినాలలో తాను కేదారు గుడారములలో నివసించానని చెప్పుచున్నాడు.

**"అయ్యో, నేను మెషెకులో పరదేశినై యున్నాను. కేదారు గుడారముల యొద్ద కాపురమున్నాను. కలహప్రియునియొద్ద నేను చిరకాలము నివసించినవాడను. నేను కోరునది సమాధానమే. అయినను మాట నా నోట వచ్చినతోడనే వారు యుద్ధమునకు సిద్ధముగుదురు"** (కీర్తన 120:5,6,7).

కేదారు నివాసులు ఇష్మాయేలు సంతానము. వారు యుద్ధ కాంక్ష కలిగినవారు. సమాధానము కోరుకొనని జనాంగము. వారితో ఈ యాత్రికుని ప్రయాణం ప్రారంభంలో ఆనందముగా ఉన్నప్పటికీ చివరికి చేదు అనుభవాన్ని మిగిల్చింది. అతడు దుష్టసహవాసము వలన చాలా వేదన అనుభవించాడు. అతనికి కలిగిన నిందలు, అవమానాలు, అతనిలో దీనత్వము కలుగజేసాయి. కనుకనే యాత్రికుని దర్శనం మారినది. అతడు ఓ క్రొత్త సమూహమును చూచి వారితో సాంగత్యము చేసాడు. ఆ సమూహపు ప్రభావము వలన కొండలవైపు కన్నులెత్తాడు; క్షేమము నెమ్మది కొరకు పైనున్న వాటిని వెదకుట ప్రారంభించాడు. **దేవుని వలననే తనకు సహాయము దొరుకునని గుర్తించాడు.** కీర్తన 121:2

స్నేహితులారా! దేవునిని ఆరాధించు ఒక సమూహము యాత్రికుని జీవితాన్ని ప్రభావితం చేసినప్పుడు మానవాళి కొరకు పవిత్రమైన రక్తాన్ని చిందించిన యేసు క్రీస్తును రక్షకునిగా కలిగిన మనము ఎందరి జీవితాలను ప్రభావితం చేయగలమో ఆలోచించండి.

**"దేవుని మందిరమునకు జనులు వెళ్ళుదుమని చెప్పినప్పుడు అతడు బహుగా సంతోషించాడు"** (కీర్తన 122:1). అప్పటివరకు సృష్టికర్తకు బదులుగా సృష్టిని పూజించిన యాత్రికుడు సృష్టికర్తను ఎరిగిన తరువాత తన జీవితపు గురిని, గమ్యాన్ని గుర్తించాడు.

**"యెహోవా సీయోనును ఏర్పరచుకొని యున్నాడు. తనకు నివాసస్థలముగా దానిని కోరుకొనియున్నాడు. ఇది నేను కోరిన స్థానము, ఇది నిత్యము నాకు విశ్రమ స్థానముగా నుండును. ఇక్కడనే నేను నివసించెదను. దాని ఆహారమును నేను నిండారులుగా దీవించెదను. దానిలోని బీదలను ఆహారముతో తృప్తిపరచెదను"** (కీర్తన 132:13,14,15).

ఈ దినాలలో అనేకులు చుక్కానిలేని నావవలె గమ్యము లేనివారై తిరుగుతూ ఉంటారు. మరికొందరు పరలోక రాజ్యములో చేరు మార్గము తెలిసిన అది మా భక్తి మార్గము కాదు అంటారు. గమ్యము లేనివారైనా, దేవుడు సిద్ధపరచిన స్థలమునకు చేర్చు యాత్ర చేయని వారెవరైనా అగ్ని గుండములో ప్రవేశింపక తప్పదు. అది సాతాను అతని అనుచరులకు సిద్ధపరచిన స్థలము. అక్కడికి చేరిన తరువాత పశ్చాత్తాపపడినా ప్రయో జనం ఉండదు. ధనవంతుడు లాజరు చరిత్ర మీకు తెలియనిది కాదు కదా! యాత్రికుడు విశ్వాసులకు తండ్రియైన అబ్రహాము గాని, యాకోబు గాని, ఇస్సాకును గాని జ్ఞాపకము చేసుకొనక దావీదును జ్ఞాపకం చేసుకుంటున్నాడు. ఎందుకు?

**1. దావీదు యొక్క సమర్పణా జీవితం :**

**"యెహోవా, దావీదునకు కలిగిన బాధలన్నిటిని అతని పక్షమున జ్ఞాపకము చేసికొనుము. అతడు యెహోవాతో ప్రమాణపూర్వకముగా మాట యిచ్చి, యాకోబు యొక్క బలిష్ఠునికి మ్రొక్కుబడి చేసెను. ఎట్లనగా యెహోవాకు నేనొక స్థలము చూచువరకు యాకోబు యొక్క బలిష్ఠునికి ఒక నివాసస్థలము నేను చూచువరకు నా వాసస్థానమైన గుడారములో నేను ప్రవేశింపను, నేను పరుండు మంచము మీదికెక్కను. నా కన్నులకు నిద్రరానియ్యను. నా కన్ను రెప్పలకు కునికిపాటు రానియ్యననెను"** (కీర్తన 132:1-5).

పై వాక్యము దేవుని యెడల దావీదునకు గల ప్రేమను, అతని యథార్థ హృదయమును తెలియజేయుచున్నది. దేవునికి గుడారము నిర్మింపబడునంత వరకు తన సుఖాన్నంతటిని త్యాగం చేయుటకు సిద్ధపడిన వ్యక్తి దావీదు. **'నన్ను ఘనపరచువానినే నేను ఘనపరుస్తారు'** అని సెలవిచ్చిన దేవుడు తనను ఎంతగానో ఆరాధించు హృదయముగల గొఱ్ఱెలకాపరియైన దావీదును ఇశ్రాయేలీయులకు మహారాజుగా చేసాడు. దావీదు దేవుని సాక్ష్యపు గుడారపు విషయమై ఎంత శ్రద్ధ కలిగియున్నాడో ఇశ్రాయేలీయుల చరిత్రను వివరించిన స్తెఫను మాటలలో గమనించగలము. **"సాక్ష్యపు గుడారము దావీదు దినముల వరకు ఉండెను. అతడు దేవుని దయను పొందెను"** (అపో.7:4,5). దేవుడు చూపిన మాదిరి చొప్పున మోషేచేత తయారుచేయబడిన సాక్ష్యపు గుడారము యెహోవా నివాసస్థలమని, ఆయన మహిమ ఎల్లప్పుడు ఆ గుడారముపై ఉన్నదని గుర్తించిన దావీదు, దాని విషయమై మిక్కిలి శ్రద్ధను కనబరిచాడు. కనుకనే అతడు దేవుని దయను పొందాడు.

ఈ రోజుల్లో అనేకులు సేవ చేయుచున్నాము అంటున్నారు కానీ, సేవ ఎలా చేస్తున్నారు అనునది ప్రాముఖ్యం. దేవుని చిత్తానుసారమైన సేవ మిమ్మును మాత్రమే గాక మీ ద్వారా అనేకులలో శుభప్రదమైన నిరీక్షణ కలుగజేసి, దేవుని దయను పొందుటకు యోగ్యులుగా చేసి, నిత్యరాజ్యమునకు చేర్చగలదు. దైవజనుడైన మోషే దేవునియొద్దనుండి ధర్మశాస్త్రమును పొందినవాడు; దేవునితో ముఖాముఖిగా మాట్లాడినవాడు. అంతటి దైవజనుడు ఒకరోజున ప్రజలయెదుట దేవుని నామమును పరిశుద్ధపరచలేకపోయాడు. అంతే! లక్షలకొలది ఇశ్రాయేలీయులను వాగ్దానదేశమునకు నడిపించుటకు నాయకునిగా ఎన్నుకొనబడిన మోషే ఆ దేశములో ప్రవేశించకుండానే తనయాత్రను ముగించవలసి వచ్చినది. దేవునిని ఘనపరచని సేవ ముగింపు ఈలాగే ఉంటుంది.

ప్రియులారా! సేవాజీవితంలో దేవునిని ఘనపరచే హృదయం, ఆయన కొరకు సమస్తమును నష్టముగా, పెంటతో సమముగా ఎంచుకొనే మనస్సు కలిగియుండాలి. అప్పుడే ఆయన చిత్తానుసారమైన సేవ చేయగలము. లోకాన్ని, సేవను మిళితం చేస్తే చివరకు గమ్యాన్ని చేరలేం. కొందరు రక్షింపబడినప్పుడే గమ్యాన్ని చేరినట్లుగా భావిస్తారు. అది పొరపాటు. రక్షణ అనునది ఒక వ్యక్తి మార్పు చెందాడు అనుటకు ఒక ప్రాథమిక అనుభవం మాత్రమే. ఆ తరువాత అతడు సజీవయాగముగా తనను దేవునికి సమర్పించుకొనుట ద్వారా పరిశుద్ధపరచబడి, పరిశుద్ధాత్మ అనుభవములో అంతము వరకు కొనసాగినప్పుడు మహిమలో చేర్చబడతాడు. ఇది కడవరి రక్షణ. ఇది ప్రతీ విశ్వాసి గమ్యమైయుండాలి.

దావీదు యెహోవాకు నివాసస్థలము కట్టువరకు నేను నా గుడారములో ప్రవేశింపను అని దేవునితో నిబంధన చేసాడు. అయితే దేవుడు దావీదు హృదయాన్ని, సమర్పణను, త్యాగమును తనపట్ల ప్రేమను యెరిగినవాడై ప్రవక్తను పంపి **"నీ కుమారుని ద్వారా నాకు ఒక మందిరము కట్టబడుతుంది. నీ కుమారునికి నేను తండ్రిగా ఉంటాను"** అని వాగ్దానం చేసాడు **(2 సమూయేలు 7:14)**. ఇది దావీదు జీవితంలో ఒక గొప్ప అనుభవం. తండ్రి దేవుని కొరకు తన సుఖాన్ని త్యాగం చేయుటకు సిద్ధపడినప్పుడు దేవుడు అతని కుమారునిగా తండ్రిగా నేనుంటానని వాగ్దానం చేస్తున్నాడు. ప్రియులారా! ఈ అనుభవములో ప్రతి విశ్వాసి, సేవకుడు నడిపించబడాలని నా ఆకాంక్ష.

**2. దావీదు తండ్రి స్వభావమును ప్రత్యక్షపరచాడు :**

దావీదు కుమారుడైన అబ్షాలోము రాజ్యకాంక్ష కలిగి తండ్రికి విరోధముగా ప్రవర్తించినందున దావీదు సింహాసనం విడిచి పారిపోయాడు. ఆ సమయములో ప్రతి ఒక్కరూ దావీదును కుమారునితో యుద్ధమునకు ప్రేరేపించిన వారే. కానీ అతడు తన కుమారుని హతము చేయుము అని సైనికులకు సెలవియ్యకపోగా, నన్నుబట్టి అబ్షాలోము యెడల దయచూపుము అని బ్రతిమిలాడుట గమనించండి. తన వేదనకు, కన్నీటికి, అవమానానికి కారకుడు కుమారుడే అయినప్పటికి దావీదు తన కుమారుని నాశనాన్ని కోరుకోలేదు. నిజమైన తండ్రి తన పిల్లల నాశనాన్ని కరుకోడు. మరియు వారిమీద ఆధారపడడు; వారి కొరకు తానే సంపాదించి పెడతాడు. వారి కొరకు తనకున్న ద్రవ్యమును వ్యయపరచుటకు సిద్ధపడతాడు; **ఇది తండ్రి స్వభావము.** ఈలాంటి మనస్సు కలిగినవారు నేటి క్రైస్తవ సంఘానికి చాలా అవసరం.

అపోస్తలుడైన పౌలు కొరింథి సంఘానికి ఇలా వ్రాయుచున్నాడు. **"నాకు కలిగినది యావత్తు మీ ఆత్మల కొరకు బహుసంతోషముగా వ్యయపరచెదనని; నన్ను నేను వ్యయపరచుకొందును"** అని అంటున్నాడు **(2 కొరింథి 12:15)**. సేవకులు సంఘానికి కాపరులు. వారు తండ్రి మనస్సు కలిగినవారుగా ఉన్నప్పుడు ఆ సంఘములోని పిల్లలు పోషింపబడి, సిద్ధపరచిన గమ్యాన్ని చేరుకోగలరు.

**3. శ్రమల ద్వారా విధేయత నేర్చుకున్నాడు :**

గొఱ్ఱెల కాపరి అయిన దావీదు ఫిలిష్తీయుడైన గొల్యాతును సంహరించాడు. ఆ తదుపరి రాజైన సౌలు తనకు, తన సైన్యానికి చేసిన మేలుకు ప్రతిగా దావీదుకు కీడు చేయనుద్దేశించాడు. నిర్నిమిత్తముగా దావీదును తరిమాడు అతనికి కొండలలో అరణ్యములలో తిరుగవలసిన పరిస్థితి ఏర్పడినది. ఓ చోట శత్రువుల బారినుండి తప్పించుకోవడానికి వెఱ్ఱివానివలె ప్రవర్తించాడు. అతడు శ్రమల కొలిమిలో కాల్చబడ్డాడు. ఒక రోజున తనకున్న సమస్తాన్ని పోగొట్టుకొని, శక్తిలేనంతగా ఏడ్చాడు. అయితే దావీదు జీవితంలో ఒక గొప్ప విశేషమేమంటే - అతడు అన్ని సందర్భాలలో తన గురిని యెహోవా మీద నిలిపాడు; ఆయన యొద్దనే విచారణ చేసాడు. ఆయనయందు భయభక్తులు గలవారికి ఏ మేలు కొదువలేదు అని విశ్వాసముతో చెప్పగలిగాడు. శోధింపబడిన దావీదు సువర్ణముగా మార్చబడ్డాడు. తన శ్రమానుభవములో దేవుడు తనకు తోడుగా వున్నాడని గుర్తించాడు. నా దేవునికి నివాస స్థలము కట్టువరకు నేను నా గుడారములో ప్రవేశింపను అని ప్రమాణము చేసాడు.

ప్రియులారా! శ్రమలు - దీనత్వమును, విధేయతను నేర్పుతాయి. **ప్రభువైన యేసుక్రీస్తు శ్రమల ద్వారా విధేయతను నేర్చుకున్నాడు** (హెబ్రీ 5:8). మనము శ్రమలనుభవించి దేవుని రాజ్యములో చేరవలసియున్నది అని దేవుని వాక్యం చెప్పుచున్నది. యేసుక్రీస్తును రక్షకునిగా కలిగిన మన జీవితాల ద్వారా అనేకులకు క్రీస్తు ప్రేమను ప్రత్యక్షపరచాలి. నిరీక్షణ లేని ప్రతి ఒక్కరిలో నిరీక్షణ కలుగజేయాలి. దావీదు వెళ్ళిన అనుభవాలే యాత్రికుడు దావీదును జ్ఞాపకం చేసుకోవడానికి ప్రధాన కారణం. ఈ అనుభవాలు మనము గురిని చేరుటకు ఉపయోగపడు సాధనాలు.

పాఠకులారా! దావీదు నిర్మించాలని తీర్మానించుకున్నది దేవుని మందిరం; అది భూసంబంధమైనది. క్రొత్త నిబంధన కాలములో నివసించుచున్న మనము దేవునికి నివాసస్థలమై యుండుటకు కట్టబడుచున్నామని అపోస్తలుడైన పౌలు సెలవిచ్చుచున్నాడు (ఎఫెసీ 2:19-22). **"తన యెడల యథార్థ హృదయము కలవారి కొరకు యెహోవా కనుదృష్టి లోకమంతట సంచారము చేయుచున్నది"** కనుక మనము యాత్రికుని వలె యథార్థ హృదయము కలవారమై, దావీదు వలె దేవుని దయను పొంది, ఆయనకిష్టానుసారమైన వారిగా జీవించాలని నా ప్రార్థన.


**దావీదు యెహోవాకు నివాసస్థలము కట్టువరకు నేను నా గుడారములో ప్రవేశింపను అని దేవునితో నిబంధన చేసాడు. అయితే దేవుడు దావీదు హృదయాన్ని, సమర్పణను, త్యాగమును తనపట్ల ప్రేమను యెరిగినవాడై ప్రవక్తను పంపి "నీ కుమారుని ద్వారా నాకు ఒక మందిరము కట్టబడుతుంది. నీ కుమారునికి నేను తండ్రిగా ఉంటాను" అని వాగ్దానం చేసాడు.**

# తెలుసుకుందాం!

★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును



➤ అతి చిన్న షార్క్ డ్వార్ఫ్ లాంటర్న్. దీని పొడవు ఏడు అంగుళాలు. అతి పెద్దది వేల్. దీని పొడవు... యాభై అడుగులు.



➤ గుండె నిమిషానికి 70-80 సార్లు కొట్టుకుంటుంది. ఈ లెక్కన రోజుకు సుమారు లక్షసార్లు లబ్‌డబ్ అంటుంది. మొత్తం మనిషి జీవితకాలంలో అది మూడు వందల కోట్ల సార్లు కొట్టుకుంటుందట!

➤ పిరమిడ్స్ అంటే ఠక్కున గుర్తొచ్చేది ఈజిప్ట్. కాని ఈజిప్టు కంటే కూడా సూడాన్‌లో ఎక్కువ (223) పిరమిడ్స్ ఉన్నాయి.



➤ మన శరీరంలో చర్మం అత్యంత పల్చగా ఉండే చోటు కనురెప్పలు. అంగుళంలో వెయ్యోవంతు మందం మాత్రమే ఉంటుంది. అత్యంత దళసరి చర్మం(అంగుళంలో ఐదో వంతు) ఉండే చోటు వీపు భాగం.

➤ ఈము పక్షులు వెనక్కి నడవలేవు.

➤ రష్మోర్ పర్వతాలపై అమెరికా అధ్యక్షుల ప్రతిమలను చెక్కడానికి పద్నాలుగు సంవత్సరాలు పట్టింది. 9,90,000 డాలర్లు ఖర్చయింది.



➤ ప్రపంచంలో రెండో పెద్ద రాజ్యాంగం అమెరికాలోని లూసియానా రాష్ట్రానిది.

➤ ఆవుల స్వేదగ్రంథులు వాటి ముక్కులో ఉంటాయి.

➤ఆక్టోపస్ కనుపాప దీర్ఘచతురస్రాకారంలో ఉంటుంది.

➤ మానవ శరీరంపై ఉండే సూక్ష్మజీవుల బరువు మనిషి బరువులో 0.01 శాతం ఉంటుంది.

➤ వెదురు మొక్కలు రోజుకు 36 అంగుళాల చొప్పున పెరుగుతాయి.

➤ జిరాఫీలకు స్వరతంత్రులు ఉండవు.

➤ ప్రపంచంలో ఎక్కువ మందికి తెలిసిన (పాపులర్) పండు టొమాటో. తర్వాతి స్థానం అరటిపండుది.

➤ ఒక కిలో తేనెను సేకరించడానికి పట్టులోని తేనెటీగలన్నీ కలిసి కనీసం నలభైలక్షల పువ్వుల మీద వాలతాయి. అందుకోసం అవి తిరిగేదూరం భూమి చుట్టు కొలతకు నాలుగు రెట్లు ఉంటుంది.



➤ కాంక్రీట్‌ను మొదటిసారి ఉపయోగించింది రోమన్లు.



శిక్షణ పొందండి! శిష్యులనుగా చేయండి!!

# మరనాత వేద పాఠశాల - విశాఖ



మరనాత విశ్వాస సమాజపు పరిచర్య


దైవజనులు
శ్రీ గుళ్ళపల్లి మోజెస్ చౌదరి గారు

'దైవసేవ-దేశసేవా తత్పరులైన యువతకు అద్భుత అవకాశం'

జన్మ, కర్మ పాప బంధితులు, బానిసలైన మానవాళికి యేసుక్రీస్తు యొక్క అవతారంలో విముక్తి లభ్యమైనది. ఈ గొప్పసువార్తను ప్రజలు విశ్వసించి, పాప విమోచన, ఆత్మ రక్షణ పొందాలంటే ఈ శుభవార్తను తెలుగువారికి చాటించే వారుండాలి. అందుకు సుశిక్షితులైన యువత కావాలి! లేవాలి!! అందుచేతనే స్వయాన ప్రభువువారే "కోత విస్తారమేగాని పనివారు కొద్దిగా ఉన్నారు" అని వాపోయారు.

ఇటువంటి దైవసేవ చేయాలనే ఆశ, దేవుడు పిలిచాడనే నిశ్చయత మరియు ఆయన పనిపట్ల సమర్పణ గలవారికి వాక్య, సేవా తర్ఫీదు నివ్వాలనే దర్శనంతో 'మరనాత వేద పాఠశాల' 33 సం॥ల క్రితం దైవదాసులు శ్రీ గుళ్ళపల్లి మోజెస్ చౌదరి గారిచే స్థాపించబడింది.

నిర్వహించుకోర్సు: 1) Diploma in Biblical Studies (D.B.S) రెండు సం॥లు (4 సెమిస్టర్లు)
2) Bachelor of Theology (B.Th) మూడు సం॥లు (6 సెమిస్టర్లు)
3) Dual Degree Courses (B.Th & B.A) మూడు సం॥లు (6 సెమిస్టర్లు)

అర్హతలు :- రక్షణానుభవము, సేవార్థమైన దేవుని పిలుపు, సమర్పణ, 18సం॥పైన వయస్సు గలవారు

వాక్యతర్ఫీదు పొందనాసక్తి గలవారు అప్లికేషన్ నిమిత్తము రూ. 50/-లు పంపి, పొంది, పూర్తిచేసి వెంటనే పంపించవలెను.

స్త్రీలకు ప్రత్యేక వసతి

భోజనము, వసతి : ఉచితం, బోధనా భాష : తెలుగు


Maranatha Veda Patasala, Visakha (2015-16)

ప్రత్యేకతలు
ఉన్నత విద్యార్హతలు, వాక్య పరిజ్ఞానము, స్వదేశీ, విదేశీ సేవానుభవం కల్గిన అధ్యాపక బృందం మరియు వ్యక్తిగతశ్రద్ధ, క్రమశిక్షణ, సిద్ధాంత, ఆచరణాత్మక సబ్జక్టుల సమన్వయము.

వివరములకు:
రెవ. శిరిపురపు సైలస్ ప్రకాష్ M.Com., M.Div. (U.S.A)
డైరెక్టర్, మరనాత వేద పాఠశాల
50-43-9, పి&టి కొలనీ, సీతమ్మధార, విశాఖపట్నం-530013
సెల్: 9848124651, 9949590555, 8897884111
maranathavisakha@gmail.com, silasindia@gmail.com





ప్రొఫెసర్ పి.శామ్ కుమార్ 9 666 444 222
డైరెక్టర్ ఎ.పి.బైబిల్ థియోలాజికల్ యూనివర్సిటి,
గాజువాక, విశాఖపట్నం, ఎ.పి.
స్వచ్ఛమైన వాక్యం వినాలని ఉందా.. అయితే ప్రతిరోజు శుభవార్త టి.వి.లో
నిరీక్షణ టి.వి.లో ప్రతిరోజు మధ్యాహ్నం 1:30 ని॥ లకు
వాక్యాన్వేషణ
కార్యక్రమాన్ని చూడండి!

## పాస్టర్ సామ్యూల్ తాటికొండ ప్రసంగాలతో

# ఆత్మీయ ఉజ్జీవ కూడికలు


బ్రదర్ సామ్యూల్ తాటికొండ

**విశాఖపట్నం, వేపగుంట :** స్థానిక యెహోవా రాఫా గాస్పల్ చర్చ్ పాస్టర్ బోని ప్రసాద్ నిర్వహణలో ఆత్మీయ ఉజ్జీవ కూడికలు జూన్ 1,2,3 తేదీల్లో జరిగాయి. సంఘంలోనే జరిగిన ఈ సభల్లో బ్రదర్ సామ్యూల్ తాటికొండ కుటుంబంతో సహా పాల్గొన్నారు.. వాక్యమందించారు. దేవుని మాటలు మనల్ని ఎంతగా బలపర్చగలవో, బాగుచేయగలవో వివరించారు. మనం ప్రతిదానికి దేవునిపైనే ఆధారపడాలన్నారు. అలాంటి వారందరూ జీవితాన ఉన్నత స్థితికి వెళ్తారన్నారు. శాంతి సమాధానాలు కలిగి జీవిస్తారన్నారు.



బ్రదర్ సామ్యూల్ తాటికొండ విశాఖలో బర్న్ & షైన్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు. వాక్యంలో ఉన్నదున్నట్లు చెప్పేందుకే ప్రాధాన్యతనిస్తారు. టక్కుటమారా గారడీ విద్యలతో విశ్వాసుల్ని ప్రలోభపెడుతూ మోసాలు చేస్తున్న వారందర్నీ వ్యతిరేకిస్తారు. అందుకోసం ఎంత దూరమైనా వెళ్తారు. దేవుని వాక్యమే మనల్ని అన్నివిధాలా కాపాడుతుందేగాని కొందరు చేస్తున్న గారడీ విద్యలకు ఏమీ జరగవంటారు. జరుగుతున్నాయన్న భ్రమను విశ్వాసులకు కలిగించుటలో ఆ యా బోధకులు పదరానిపాట్లు పడుతుంటారన్నారు. దేవుని వాక్యమే మనల్ని స్వస్థపరుస్తుందిగాని నూనెలు, రుమాళ్లు కావు అని బ్రదర్ సామ్యూల్ తాటికొండ నాటి కూడికల్లో వివరించారు.

పాస్టర్ బోని ప్రసాద్ కార్యక్రమాన్నంతటిని సక్రమంగా నిర్వహించారు. దేవునిలో బలపర్చే మాటలు చెప్పే బ్రదర్ సామ్యూల్ తాటికొండ మా సంఘానికి వచ్చి వాక్యమందించుట మాకెంతో సంతోషాన్నిచ్చిందన్నారు విశ్వాసులు. సేవకులకు ఆతిథ్యమిచ్చుటలో పాస్టర్ బోని ప్రసాద్ కుటుంబం ఎంతో శ్రద్ధ చూపింది. 'క్రైస్తవనాడు' ఎడిటర్ బ్రదర్ వై.కనకరాజు మంగమ్మ దంపతులు నాడు జరిగిన కూడికల్లో రెండోరోజున పాల్గొన్నారు. విశ్వాసులకు గ్రీటింగ్స్ చెప్పారు.

## ఎ.ఆర్.స్టీవెన్సన్

# సువార్త సంగీత పండుగలు


ఎ.ఆర్.స్టీవెన్సన్


రెవ.డా.బి.డేవిడ్ కిరణ్‌కుమార్

**యలమంచిలి, విశాఖ జిల్లా :** స్థానిక కాపరి రెవ.మోజెస్ ఆధ్వర్యంలో ఎ.ఆర్.స్టీవెన్సన్ బృందంతో సువార్త సంగీత పండుగలు మూడు రోజులపాటు జరిగాయి. మొదటి రెండురోజులు వాక్యం చెప్పేందుకు గుంటూరుకు చెందిన అబ్రహాం ఆహ్వానించబడ్డారని తెలిసింది. మూడవ దినాన వాక్యం చెప్పేందుకు అడ్డురోడ్డుదరినున్న క్రైస్ట్ సాల్వేషన్ చర్చ్ అధినేత రెవ.డా.డేవిడ్ కిరణ్ కుమార్ ఆహ్వానించబడ్డారు. రెవ.డా.బి.డేవిడ్ కిరణ్‌కుమార్ ఆ యా పరిసర ప్రాంతాల్లోనే గాక ఇతర జిల్లాలు, దేశవిదేశాల్లోనూ ఈమధ్య ఎక్కువగా వాడబడుతున్నారని ఆ ప్రాంత పాస్టర్స్ ఫెలోషిప్ సాక్ష్యమిస్తుంది. అలాగే ఆయన తమ ఫెలోషిప్‌లకు కూడా ఎంతో సహకార మందిస్తుంటారని తెలిపారు. ఈ సభలను నిర్వహించిన రెవ.మోజెస్ తదితరులు రెవ.డా.బి.డేవిడ్ కిరణ్‌కుమార్‌కు సన్నిహితులేగాక పాస్టర్స్ ఫెలోషిప్‌లో వివిధ పదవులను నిర్వహిస్తున్నవారే!


విశ్వాసులు.. వాక్యమందిస్తున్న రెవ.డా.బి.డేవిడ్ కిరణ్‌కుమార్

# వెలుగు దూత ఎవరు?

## మీ జవాబేంటి?

మనలో చాలామంది 'వెలుగు దూత' ఎవరన్నదానికి జవాబు రకరకాలుగా చెబుతుంటారు. మీరేమనుకుంటున్నారో మాకు తెలియజేయగలరు. మీ వివరణా మేము ప్రచురిస్తాం. మీ వివరణ 8333012184 వాట్సప్ నెంబర్‌కు పంపగలరు. దేవుని వాక్య విస్తరణలో మీరంతా పాలివారవాలన్నది మా ఆకాంక్ష. అత్యధికుల్లో ఇలాంటి ఆసక్తి లేకపోవడం వల్లే పరిశుద్ధగ్రంథంలో తప్పులంటూ అనేకులు విమర్శిస్తున్నారు.. పుస్తకాలూ రాస్తున్నారు. వాటికి ముగింపు పలకాలంటే వాక్యభావాన్ని మనం విస్తారంగా వెదజల్లాలన్నది వాక్యాసక్తిపరుల కోరిక. రండి! ఇటువంటివెన్నో వివరణలు సమాజంలోకి పంపుదాం!! పరిశుద్ధగ్రంథ ఔన్నత్యాన్ని చాటుదాం -బ్రదర్ వైకెయార్.

## ...ఇవా దేవుని సేవలు?!

● చర్చి కడిగితే సేవ? ● చర్చిలో కుర్చీలు, చాపలు వేస్తే సేవ? ● వాల్‌పోస్టర్లు అంటిస్తే సేవ? ● మీటింగుల పాంప్లెట్స్ పంచడం సేవ? ● సిడిలు పుస్తకాలు అమ్మడం

ఇలా సేవంటూ లేఖనాల్లో అవగాహనలేని వారిని, అమాయకుల్ని, యవ్వనస్థులైన స్త్రీలను, యువతను వాడుకొంటూ తమ పబ్బం గడుపుకుంటున్న పాస్టర్లు ఉండుట దౌర్భాగ్యం. పాస్టర్ల కుటుంబాల్లో పిల్లలు, స్త్రీలు, యవ్వనస్థులు మాత్రం ఆ సేవలు(?) చేయరు! వారికి ఆ సేవల ద్వారా లభించే ఫలితం అక్కర్లేదా అని ఆ యా సంఘటనలను, తద్వారా వీధుల్లో జరిగే చర్చలను చూస్తున్న, వింటున్న అనేకమంది బాధపడుతున్నారు. ఆ పాస్టర్లు చేస్తుంది లేఖనానుకూలమా అని ప్రశ్నిస్తున్నారు. దీనికి అటువంటి పాస్టర్లేం చెబుతారో మరి! - బ్రదర్ వైకెయార్

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

# విశాఖపట్నం గాజువాక బాప్టిస్ట్ చర్చిలో లొల్లి!

**గా**జువాకలోనున్న బాప్టిస్ట్ వారిదీ అదేదారి. పెద్దల్లో అనైక్యత సంఘాన్ని వీధుల్లోకి తెచ్చింది. పోలీస్‌స్టేషన్ వరకు వ్యాజ్యం వెళ్లింది. స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ మధ్యవర్తిత్వం మాకు మేలు చేస్తుందని చీలిపోయిన రెండు వర్గాల వారూ భావిస్తున్నారు.

సంఘానికి పెద్దగానున్న శ్రీమతి ఫ్లోరానైనా తదితర స్త్రీల సమాజంవారు విజయ్‌కుమార్ వ్యవహారశైలి తమకు నచ్చలేదని, సంఘాన్ని తనిష్టప్రకారం ఆడించాలని





వివాదానికి కారణంగా చెప్పబడుతున్న మాజీ సంఘపెద్ద మరియు టిడిపి నాయకుడు **పి. విజయకుమార్**

చూస్తున్నారని, అలాగే నిధుల దుర్వినియోగం జరిగిందని అత్యధిక సంఖ్యాకులు ఆయనపై ధ్వజమెత్తారు. పోలీస్ కంప్లైంట్ సహితం ఇచ్చారు. ఇప్పుడు వ్యాజ్యం పోలీస్ స్టేషన్‌లో ఉంది. ఇదెంత మాత్రమూ సంఘానికి క్షేమకరం కాదని ఈ సంగతులు వింటున్న పాస్టర్లు, విశ్వాసులు చర్చించుకొంటున్నారు.

ప్రస్తుతానికి సంఘం స్త్రీల సమాజం ఆజమాయిషీలో నడుస్తోందని, ప్రస్తుత కాపరిగా విజయనగరానికి చెందిన పాస్టర్ డేనియేల్‌ని స్త్రీల సమాజంవారు నియమించుకున్నారు. సంఘంలో పరిస్థితులు సానుకూలమైన తర్వాతే ఎలక్షన్లు పెడతామని స్త్రీల సంఘానికి అధ్యక్షులైన ఫ్లోరానైనా అంటున్నారు. దానికి స్త్రీల సంఘమంతా వత్తాసుపలుకుతున్నారు. ఈ వార్త రాస్తున్నప్పటికి రెండు ఆదివారాలూ స్త్రీల సమాజం ఆధ్వర్యంలో ఆరాధనలు జరిగాయి. రెండు పెళ్లిళ్లూ జరిగాయని తెలిసింది. అందు ఒక పెళ్లికి 'క్రైస్తవనాడు' హాజరైంది.

సంఘపెద్ద విజయ్‌కుమార్‌ను 'క్రైస్తవనాడు' ఫోన్‌లో సంప్రదించి విషయాలను అడగ్గా వారి స్పందన ఇలా తెలిపారు... సంఘంలో మేమంతా కుటుంబీకులం. ఎవో మనస్పర్థలు వచ్చాయి. వాటిని మేము సాల్వ్‌చేసుకుంటాం. మళ్లీ అందరం ఒక్కటవాలన్నదే నా కోరిక. ఒక్కటవుతాం కూడా! ఇప్పటికే జరిగినదాన్నిబట్టి అందరూ బాధపడుతున్నారు. అలా జరక్కుండా ఉండాల్సిందన్నట్లు ఆయన తన అభిప్రాయాన్ని చెప్పుకొచ్చారు.

**ఫ్లాష్! ఫ్లాష్!!**

సంఘంలో స్త్రీలకు గాయాలయ్యేట్లు ఈ గొడవలు దారితీసాయని తెలుస్తోంది! **(పూర్తి వివరాలు వచ్చే పేపర్లో)**


Raj 'n' Raj's Charitable Trust

Regd. No. : 297/2016



## రాజ్ 'ఎన్' రాజ్స్

రి.నెం.: 297/2016 ఛారిటబుల్ ట్రస్ట్

**మా**కున్నంతలోనే అవసరాల్లో ఉన్న ఎందరికో సహకరించుట మొదట్నుంచి మాకు అలవాటు. ప్రభువైన యేసు కృపవల్ల దేవుని దయతో క్రీ.శ.2006లో 'క్రైస్తవనాడు' పేపరు ప్రారంభమైంది. అప్పట్నుంచి దేవుని దయ మనుష్యుల దయతో 'క్రైస్తవనాడు' వర్ధిల్లుతూనే ఉంది. అలా వర్ధిల్లినకొలదీ సేవా కార్యక్రమాలు పెంచుకొంటూ వచ్చాం. ఇకపై ఆ యా కార్యక్రమాలు మరింత విస్తరించేందుకు శ్రీమతి మంగమ్మ ఫౌండర్‌గా ప్రారంభమైనదే "రాజ్ 'ఎన్' రాజ్స్ ఛారిటబుల్ ట్రస్ట్" అని సవినయంగా అందరికీ తెలియజేస్తున్నాం. ఈ ట్రస్ట్‌కు ఎవరు ఎటువంటి సహకారమందించినా ఆ యా సహకారాలు అవి అందాల్సినవారికి నేరుగా.. సక్రమంగా.. అందేట్లు చేయడమే మాకోలక్ష్యం. అందుకు మా ప్రయత్నం మేం చేస్తాం. మీ కుటుంబ ప్రార్ధనా సహకారాలు ఆ పనిలో మాకెంతో తోడ్పడగలవు. మేం ఏ కార్యక్రమం జరిపినా అది దేవునికి మహిమ తెచ్చేట్లు, సహకారం పొందేవారు సంతోషించేట్లు, ట్రస్ట్‌కు సహకరించేవారు మెచ్చేట్లు, తద్వారా అందరూ దైవాశీర్వాదాలు పొందేట్లుండాలన్నది మా ఆశ. అందుకే మీ ప్రార్ధనలు కోరుతున్నాం. వీలునుబట్టి మరిన్ని విషయాలను మీతో పంచుకొంటూనే ఉంటాం. **యేసు కృపలో మనందరి తండ్రియైన దేవుడే సాక్షిగా.. ప్రభుసేవలో.. ప్రజాసేవలో..**

**మీరు అభిమానించే మరియు మీకోసం కుటుంబ ప్రార్ధనలో ప్రతిదినం గుర్తుచేసుకొనే...**

**– బ్రదర్ వైకెయార్ & ఫ్యామిలీ,** తెలుగు రాష్ట్రాలు.

Website : rajnrajscharitabletrust.weebly.com

Email : rajnrajscharitabletrust@gmail.com


**పుస్తకం గొప్పదనం దాని క్వాలిటీ, అందులోఉండే విషయంమీద కాదు, అది అందించే ఆలోచనపై ఆధారపడి ఉంటుంది - లోకోక్తి**

## ప్రభువునందు నిద్రించిన

# శ్రీమతి వైలాబత్తుల మేరీ రాజరత్నం



**వి**శాఖ ట్రినిటీ లూథరన్ చర్చ్ మాజీ కోశాధికారి వైలాబత్తుల కుమార్‌బాబు తల్లి శ్రీమతి మేరీ రాజరత్నం 6వ, తేదీన ప్రభువునందు నిద్రించారు. కుమార్‌బాబు కుటుంబీకులు వారి తండ్రి వైలాబత్తుల రాజరత్నం పేరట ట్రస్ట్‌ను స్థాపించి సేవలందిస్తున్నారు. శ్రీమతి మేరీ రాజరత్నం మృతి ఆ కుటుంబానికి తీరని లోటని అనేకులు తమ బాధను వ్యక్తపరచారు. పెద్ద దిక్కుగానున్న తల్లి ఇప్పుడు లేకున్నా.. ప్రభువే వారికి ఆదరణ అంటూ తమ భావాలను పంచుకొన్నారు. వారిలో 'క్రైస్తవనాడు' ఎడిటర్ బ్రదర్ వైకెయార్ ఉన్నారు.



వైలాబత్తుల కుమార్‌బాబు



శ్రీమతి మేరీ రాజరత్నం కుబుంబసభ్యులు



శ్రీమతి మేరీ రాజరత్నం వ్యక్తిత్వాన్ని గురించి ప్రారంభసాక్ష్యమిస్తున్న ట్రినిటి లూథరన్ సంఘకాపరి రెవ.దొరైరాజు, వేదికపై రెవ.జార్జి చీడి(వాల్తేర్ సెమిట్రీబోర్డ్, పెంతెకోస్తు చర్చి అధ్యక్షులు) రెవ.ఫిలిప్ (ట్రినిటి సంఘ కాపరి) మరియు రెవ.జార్జిరాజు తదితరులు





శ్రీకాకుళం

# రోడ్డుపై గుడ్ ఫ్రైడే ఆరాధన!

**శ్రీ**కాకుళం నరసన్నపేటలోనున్న బాప్టిస్ట్ సంఘంలో ఆధిక్యతా పోరాటం మొదలై చివరికది రోడ్డుమీదే గుడ్‌ఫ్రైడే ఆరాధన జరుపుకునే దుస్థితికి తెచ్చింది. ఇంతకు మించిన దౌర్భాగ్యం ఏముంటుందని ఆ ప్రాంత క్రైస్తవుల్లో చర్చలు సా..గుతున్నాయి. సంఘానికి సంబంధించిన తాళం పోలీస్‌స్టేషన్‌లో ఉంటుంది. ఆరాధన చేయాలంటే పోలీస్‌వారు ఆ తాళం ఇస్తేనే జరుగుతుంది. పెద్దలు రెండు గ్రూపులుగా వీడి ఆధిపత్యానికై వెంపర్లాడుతూ యేసు నామాన్ని వీధుల్లోకి తెచ్చారని శ్రీకాకుళం ప్రాంతంలో ఇది విన్నవారందరూ ఈసడించుకొంటున్నారు. కనీసం ఈ వార్త రాసేటప్పటికైనా వారందరూ ఏకంగావాలని ప్రార్థించే క్రైస్తవులూ లేకపోలేదు. స్థానిక సి.ఐ. డి.నవీన్ కుమార్ పెద్దలతో చర్చలు జరిపి వారందరూ ఏకతాటిపైకి వస్తే వారికి, ప్రభువుకు మంచిదని సలహా ఇచ్చారు. అందుక్కారణం – ఆయనా క్రైస్తవులే! కనీసం ఆయనకున్నపాటి ప్రేమ సంఘపెద్దలకు లేదాయని శ్రీకాకుళం ప్రాంత క్రైస్తవులు ప్రశ్నిస్తున్నారు.



సిబిసిఎన్‌సి నాయకులు తాడి ఐజక్, మేర జేసుదాసు తదితరులతో సంఘంలో గొడవలను గురించి చర్చించి సలహాలిస్తున్న సి.ఐ. డి.నవీన్ కుమార్

# పిరికితనము

భయము, పిరికితనము ప్రతి మానవునిలో స్వాభావికముగా ఉంటాయి గాని దైవశక్తి ద్వారా వాటిని జయించాలి. పిరికితనము నీలో ఉంటే నిన్ను బలహీనుడిగా, చేతకానివాడిగా, అసమర్థుడిగా చేస్తుంది. అందుకే నీలో నుండి పిరికితనము తొలగించుకోవాలి. కొందరు ప్రతి విషయమునకు భయపడుతుంటారు. పిరికివాడు దినమునకు వెయ్యిసార్లు చస్తాడట. విశ్వాసి పిరికివాడుగా ఉండకూడదు. దేనికీ భయపడకూడదు. దేవుడు మనకు శక్తియు ప్రేమయు ఇంద్రియ నిగ్రహముగల ఆత్మనే యిచ్చాడుగాని పిరికితనముగల ఆత్మనివ్వలేదు.

**'దేవుడు మనకు శక్తియు ప్రేమయు, ఇంద్రియ నిగ్రహమునుగల ఆత్మనే యిచ్చెను గాని పిరికితనముగల ఆత్మ నియ్యలేదు.'** – 2తిమోతి 1:7.

నీ వ్యక్తిగల జీవితములో, కుటుంబ జీవితములో, సేవా జీవితములో సమర్థవంతముగా ఉండాలంటే పిరికితనమును తొలగించుకోవాలి. దేవునిబట్టి ధైర్యము తెచ్చుకోవాలి. దేవుని వాగ్దానములు, మాటలు జ్ఞాపకము చేసుకోవాలి. ఎప్పుడైతే దేవునిబట్టి ధైర్యము తెచ్చుకుంటావో అప్పుడు దేవుని శక్తి నిన్ను ఆవరిస్తుంది. మనము ఓడిపోయిన వారముగా ఉండము గాని అన్నిటిలో అత్యధిక విజయము పొందుతాము. పరిశుద్ధాత్మ దేవుడు నీకు సహాయకుడిగా ఉండి నిన్ను బలపరుస్తాడు.

దావీదు భక్తుడు అతడికి కలిగిన శ్రమలో ఏడ్చుటకు శక్తిలేనంత బిగ్గరగా ఏడ్చాడు కాని తిరిగి దేవుని బట్టి ధైర్యము తెచ్చుకున్నాడు. శక్తి పొందాడు. అందుకే **'నేను యెహోవాయొద్ద విచారణచేయగా ఆయన నాకుత్తరమిచ్చెను. నాకు కలిగిన భయములన్నిటిలోనుండి ఆయన నన్ను తప్పించెను.'** – కీర్తనలు 34:4 అని అంటున్నాడు.

అన్యజనులకు సజీవుడైన జీవముగల నిజదేవుడు లేడు. దేవుని వాక్యము లేనందున సమస్యలతో తడబడతారు. శ్రమలలో దిక్కుతోచక వాటిని ఎదుర్కొనే మనోబలము, ధైర్యము లేక ఆత్మహత్య చేసుకుంటారు. పిరికివారే ఆత్మహత్య చేసుకుంటారు. ఆత్మహత్య పాపము. వారికి జీవితములో ఎదురయ్యే సమస్యలు తట్టుకోవడానికి శక్తి ఉండదు. రక్షింపబడిన దేవుని బిడ్డలకు, విశ్వాసులకు దేవునియందు గొప్ప నిరీక్షణ ఉంది. శ్రమలలో దేవుడు తోడైయుండి ఆ శ్రమలనుండి నిన్ను విడిపిస్తాడు. దేవుని సెలవు లేకుండ మన జీవితములో ఏదీ సంభవించదు. దేవుని ప్రేమించువారికి అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడినవారికి సమస్తము సమకూడి జరుగుతాయి. గనుక దేనికీ భయపడే అవసరములేదు. దేవుని సెలవు లేకుండా నీ తలవెంట్రుకలలో ఒక్కటైనను నేలరాలదు. కాబట్టి నీ విశ్వాసయాత్రలో ధైర్యముగా ముందుకు సాగాలి.

**'నాయందు మీకు సమాధానము కలుగునట్లు ఈ మాటలు మీతో చెప్పుచున్నాను. లోకములో మీకు శ్రమ కలుగును; అయినను ధైర్యము తెచ్చుకొనుడి, నేను లోకమును జయించి యున్నానని.'**

– యోహాను 16:33

ఒకసారి వార్తాపత్రికలో ఒకవార్త చదివాను. తల్లి, ఇద్దరు ఆడపిల్లలతో పెద్ద భవనములో ఉంటున్నారు. వారు ధనవంతులు. వారికి ఏ కొదువలేదు. కొద్ది కాలము క్రితము ఆ యింటి యజమానుడు గుండెపోటుతో మరణించాడు. అప్పటి నుండి వారు భయభ్రాంతులకు లోనై పిరికితనముతో ఇంటినుండి బయటకు రాకుండ ఎవరితో కలువకుండ తలుపులు బిగించుకొని లోపలే ఒంటరిగా ఉండేవారు. ఇంట్లో ఉన్న చెత్త కూడ బయట పడవేసేవారు కాదట. ముగ్గురూ ఆహారం లేకుండ కృంగిపోయి చివరకు చనిపోయారు. పిరికితనమనే దయ్యపు ఆత్మచేత బందీలయిపోయి చనిపోయారు. ఇరుగు పొరుగువారు వారు కనబడటము లేదనుకుంటుండగా ఆ భవనము నుండి కుళ్లిపోయిన మురుగువాసన వస్తుండగా వెళ్లిచూస్తే వారి దేహములు కుళ్లిపోయి వాసన కొడుతున్నాయి. వారు తమ సూసైడ్‌నోట్‌లో మాకు అన్నీ ఉన్నాయి గాని జీవితములో బ్రతికే ధైర్యము లేదని వ్రాసారట. పిరికితనముతో ప్రాణములు తీసుకున్నారు. దేవుని కలిగిన మనమెంత ధన్యులము! ఎంతో మంది రక్షింపబడిన దేవుని బిడ్డలు వారి భర్తలను కోల్పోయినా అధైర్యపడక నిరాశ, నిస్పృహలకు లోనవకుండ; నన్ను సృష్టించినవాడు నాకు భర్తయై యున్నాడని ధైర్యము తెచ్చుకొని జీవిత ప్రయాణములో ముందుకు సాగిపోతున్నారు. తల్లి దండ్రియై పిల్లలను పోషిస్తున్నారు. దైవకార్యములు చేస్తున్నారు. విశ్వాసముతో సాగిపోతున్నారు.



డా.జాయ్ చెరియన్
యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్
రాం నగర్, (హైద్రాబాద్)

దేవుడు నీకు సేవా దర్శనమిస్తే కావలసిన వనరులనిస్తాడు; కుటుంబమునిస్తే దానిని చక్కగా నడిపించే శక్తి, సామర్థ్యమునిస్తాడు. పిల్లలను ఇస్తే వారిని పోషిస్తాడు. నీ మధ్య నీ పిల్లలను ఆశీర్వదిస్తాడు. నీకు ఏ కీడు తగులదనే విశ్వాసముతో ధైర్యముగా ఉండాలి. యేసుప్రభువు పునరుత్థానుడై ఆరోహణమగునప్పుడు – మీరు పరిశుద్ధాత్మ శక్తిని పొందే వరకు యెరూషలేములో కనిపెట్టి యుండుమని శిష్యులకు చెపుతాడు. ఎందుకంటే పరిశుద్ధాత్మ శక్తి లేకపోతే ఓడిపోతాము. సేవ చేయాలన్నా, సంఘము నడిపించాలన్నా, కుటుంబమును నడిపించాలన్నా నీకు పరిశుద్ధాత్మ శక్తి ఎంతో అవసరం. నీ జీవితములో ఎదురయ్యే నిందలు సహిస్తూ, అవమానములు భరిస్తూ, ఆటంకములు పడద్రోస్తూ ధైర్యముగా దేవుని చిత్తము నెరవేర్చాలంటే పరిశుద్ధాత్మతో నింపబడాలి. మనుష్యులు పెట్టే నిందలకు భయపడితే ముందుకు సాగలేవు. పిరికితనము నీలో ఉంటే ఏ పని చేయలేవు. ఉపద్రవములు, నిందలు, హింసలు, కరవు, రోగము ఏదైనా ధైర్యముగా ఎదుర్కోవాలి. కొందరికి అనారోగ్యత సంభవిస్తే ఈ రోగము చంపివేస్తుందని భయపడతారు. భయపడకుండ ప్రార్థన చేయాలి. స్వస్థత దేవునియొద్ద నుండే వస్తుంది. సర్వశక్తిగల దేవుడు, స్వస్థపరచే దేవుడు చిన్న రోగమైన, పెద్ద రోగమైనా నిన్ను స్వస్థపరుస్తాడు. ఆయనకు అసాధ్యమైనది, ఆయన శక్తికి మించిన కార్యమేదీ లేదని గ్రహించాలి. ధైర్యముగా ఉండాలి. సమస్యల నుండి తప్పించుకొని పారిపోవడము కాదు. కాని సమస్యలలో ధైర్యముగా నిలబడి వాటిని పరిష్కరించుకొనే శక్తిని పొందాలి. ఈ లోకములో మీకు శ్రమ కలుగుతుంది. అయినను ధైర్యము తెచ్చుకొనుడి; లోకమును జయించిన జయశాలియైన ప్రభువు మనతో ఉండగా భయమెందుకు? పిరికివాడు దేవుని కయిష్టులు. పిరికివాడు దేవుని రాజ్యములో ప్రవేశించరు. కాబట్టి క్రీస్తు యొక్క మంచి సైనికునివలె ధైర్యముతో ముందుకు సాగాలి.

**'క్రీస్తుయేసు యొక్క మంచి సైనికునివలె నాతోకూడ శ్రమను అనుభవించుము.'** – 2తిమోతి 2:3. అని అపో.పౌలు తన ఆత్మీయ కుమారుడైన తిమోతిని ఆదేశిస్తున్నాడు. సైనికులు ఏ విధముగా దేశరక్షణ కొరకు పోరాడటానికి సిద్ధముగా ఉంటారో అలాగే విశ్వాసులు ప్రభువు యొక్క మహాశక్తిని బట్టి అపవాదిని ఎదురించుటకు క్రీస్తు యొక్క మంచి సైనికుని వలె పోరాడుతూ ధైర్యముగా సాగిపోవాలి.

**'పిరికివారును, అవిశ్వాసులును, అసహ్యులును, నరహంతకులును, వ్యభిచారులును, మాంత్రికులును, విగ్రహారాధకులును, అబద్ధికులందరును అగ్నిగంధకములతో మండుగుండములో పాలుపొందుదురు; ఇది రెండవ మరణము.'** – ప్రకటన 21:8.

నరకమునకు వెళ్లేదారి జాబితాలో మొదట పిరికివారే ఉన్నారు. పిరికివారు అగ్నిగంధకములతో మండు గుండములో పడతారు. దేవుని దృష్టిలో పిరికితనము మహాపాపము. గొప్పదేవుడిని కలిగియుండి, పిరికివారుగా ప్రతి విషయమును అనుమానిస్తే దేవునికి వ్యతిరేకముగా పాపము చేసినట్లే అవుతుంది. దేవునిపై అచంచలమైన విశ్వాసముంటే నీలో పిరికితనముండదు. అసాధ్యమైన కార్యములను కూడ దేవుడు సాధ్యపరుస్తాడు అని నమ్మాలి. దేవుడి చిత్తానుసారమైన ప్రతి ప్రార్థనకు ఆయన జవాబిస్తాడని విశ్వసించి, ప్రార్థించాలి.

**'ప్రియులారా, మిమ్మును శోధించుటకు మీకు కలుగుచున్న అగ్నివంటి మహాశ్రమనుగూర్చి మీకేదో యొక్క వింత సంభవించునట్లు ఆశ్చర్యపడకుడి. క్రీస్తు మహిమ బయలుపరచబడినప్పుడు మీరు మహానందముతో సంతోషించు నిమిత్తము, క్రీస్తు శ్రమలలో మీఉ పాలివారై యున్నంతగా సంతోషించుడి. క్రీస్తు నామము నిమిత్తము మీరు నిందపాలైనయెడల మహిమస్వరూపియైన ఆత్మ, అనగా దేవుని ఆత్మ, మీమీద నిలుచుచున్నాడు గనుక మీరు ధన్యులు.'** – 1పేతురు 4:12-14

ఈ లోకములో శ్రమలు తప్పక కలుగుతాయి. శ్రమలలో పిరికితనముతో భయపడక ధైర్యముగా ఉండాలి. దేవుడు శ్రమలలో మనలను ఒంటరిగా వదిలిపెట్టడు. షద్రకు, మేషాకు, అబేద్నెగోలను అగ్ని గుండములో పడవేసినప్పుడు నాలుగవ వ్యక్తిగా దేవుడు వారి మధ్య ఉండి అగ్నివాసన అంటకుండ వారిని కాపాడాడు. దేవుని బట్టి విశ్వాసులు ధైర్యము తెచ్చుకోవాలి. ప్రతి దానికి భయపడవద్దు. భయపడుట వలన మనుష్యులకు ఉరి వస్తుంది. యెహోవాయందు నమ్మకముంచువారు సురక్షితముగా ఉంటారు. ఏది జరుగుతుందని నీవు భయపడతావో అదే నీకు జరుగుతుంది. జాగ్రత్త!

**'ఏది వచ్చునని నేను బహుగా భయపడితినో అదియే నాకు సంభవించుచున్నది. నాకు భీతి పుట్టించినదే నామీదికి వచ్చుచున్నది.'**

– యోబు 3:25

మనము దేవునికే భయపడాలి. మరి దేనికీ భయపడకూడదు. పిరికివాడు రోజుకు వెయ్యిసార్లు చనిపోతాడు గాని నీతిమంతుడు, ధైర్యవంతుడు ఒక్కసారే చనిపోతాడు. విశ్వాసులకు మరణము కూడ పరలోకమునకు వెళ్లడానికి మార్గమైపోతుంది. శరీరము మట్టిలో కలిసిపోతుంది గాని ఆత్మ దేవుని యొద్దకు వెళుతుంది. విశ్వాసి మరణమునకు భయపడకూడదు.

ఒకరోజు ఒక తల్లి నాకు ఫోన్ చేసి – అమ్మా, మీరు నా కొరకు ప్రార్థించాలి, నేను చనిపోతానేమోనన్న భయం నన్ను కృంగదీస్తుంది అని భయపడుతూ చెప్పింది. నేను గృహమునకు వెళ్లి తలుపు తట్టినప్పుడు పనిమనిషి తలుపు తీసింది. ఆ తల్లి బెడ్‌రూమ్‌లో ఒక మూలకు భయముతో వణికిపోతు కూర్చొని యున్నది. ఆమెకు భర్త లేడు. పిల్లలు ఉద్యోగరీత్యా దూరముగా ఉంటున్నారు. ఈ తల్లి ఎందుకు భయపడుతుందంటే – నేను చనిపోతే నా ఆస్తి అంతా ఎవరి వశమవుతుంది? నాకెవరూ లేరు నేను ఒంటరిగా ఉన్నానని దిగులుపడుతుంది. నేను సూనేరాసి ప్రార్థించి ఆమెను కౌన్సలింగ్ చేశాను. దేవుడు ఆమెకు విడుదల ఇచ్చాడు. దేవునికి స్తోత్రం! దేవుడు ఈ లోకమునకు వెలుగుగా ఉండాలని విశ్వాసులను నియమించాడు. ప్రార్థనతో దేవుని వాక్యముతో ఇతరులలో ఉన్న భయమును పారద్రోలాలి గాని మనమే భయపడితే ఎలా? పిరికివారు దేవుని శక్తిని ఆశ్రయించరు గాని కలవరముతో మంత్ర శక్తుల తట్టు, శకునగాండ్ర తట్టు తిరుగుతుంటారు. అయ్యో, అట్టివారికి శ్రమ అని దేవుని వాక్యములో ఉంది. యెహోవాను విడిచి వేరొకని అనుసరించువారికి శ్రమలు విస్తరిస్తాయి. కాబట్టి పిరికితనము నీలో ఉంటే తొలగించుకోవాలి.

దేవుడు మనకు శక్తియు ప్రేమయు ఇంద్రియ నిగ్రహముగల ఆత్మ నిచ్చాడు.

పిరికివారు పరిశుద్ధాత్మతో నింపబడితే దేవుని కొరకు గొప్ప కార్యములు చేస్తారు. పేతురు యేసుప్రభువుతో $3^{1/2}$ సంవత్సరాలు నడిచాడు గని ప్రభువు సిలువ దగ్గర నిలువలేక యూదులకు భయపడి పారిపోయాడు. ప్రభువు ఎవరో నాకు తెలియదు, నేను అతనిని ఎరుగనే ఎరుగనని ముమ్మారు బొంకాడు. ప్రభువు పునరుత్థానుడయ్యాడని మరియ చెప్పినప్పుడు సమాధి దగ్గరకు వచ్చి చూసి వెళ్లిపోతాడు. ప్రాణభయముతో దాగియుంటాడు. అలాంటి పిరికి పేతురు పరిశుద్ధాత్మ చేత నింపబడినప్పుడు అనేకమైన గొప్ప కార్యములు చేశాడు. ఏ యూదులకు భయపడి పారిపోయాడో ఆ యూదులకు ధైర్యముగా సువార్త ప్రకటించాడు. పేతురు ప్రసంగమునకు ఐదువేల మంది రక్షింపబడ్డారు. యేసుక్రీస్తు నామములో తప్ప మరి ఏ నామములో రక్షణ లేదని నిర్భయముగా ప్రకటిస్తున్నాడు. ప్రభువు కొరకు హతసాక్షిగా మారిపోయాడు. సిలువ దగ్గర నిలబడటానికి భయపడినవాడు ప్రభువు కొరకు తలక్రిందులుగా సిలువ వేయబడ్డాడు. పరిశుద్ధాత్మతో నింపబడితే దేవుకీ భయపడవు. పరిశుద్ధాత్మ సహాయం ద్వారా గొప్ప కార్యములు చేస్తావు.

**'యెహోవా దూత వచ్చి అబీయెజ్రీయుడైన యోవాషునకు కలిగిన ఒఫ్రాలోని మస్తకి వృక్షము క్రింద కూర్చుండెను. యోవాషు కుమారుడైన గిద్యోను మిద్యానీయులకు మరుగైయుండునట్లు గానుచాటున గోధుమలను దుళ్లగొట్టుచుండగా, యెహోవా దూత అతనికి కనబడి – పరాక్రమముగల బలాఢ్యుడా, యెహోవా నీకు తోడైయున్నాడని అతనితో అనగా.'**

– న్యాయాధి. 6:11,12

దేవుని చేత ఏర్పాటైన గిద్యోను శత్రువులకు భయపడి గానుగ చాటున గోధుమలను దుళ్లగొడుతున్నాడు. శత్రువులను ఎదుర్కొనే ధైర్యము లేక పిరికివాడుగా ఉన్న గిద్యోనుకు యెహోవా దూత కనబడి పరాక్రమము గల బలాఢ్యుడా అంటూ పిలుస్తున్నాడు. యెహోవా అతనికి తోడైయున్నాడు. గనుక అతడు బలాఢ్యుడే. ఆయన బలహీనులకు బలమిచ్చే దేవుడు, శక్తిహీనులకు బలాభివృద్ధి కలుగజేసేవాడు. అందుకే నీ బలహీనతల తట్టుకాక దేవుని బలము తట్టుచూడాలి. అందుకే అపో.పౌలు – నన్ను బలపరచువానిని బట్టి నేను సమస్తము చేయగలను అంటున్నాడు. కావున దేనికీ భయపడక ధైర్యముగా ఉండాలి.

ఏలియా ప్రవక్త యెజెబెలు రాణికి భయపడుతున్నాడు. ఆమె అతని ప్రాణము తీస్తానని బెదిరిస్తుంది. ఏలియా ప్రార్థన చేస్తే ఆకాశము నుండి అగ్ని దిగివచ్చింది. 3 1/2 సంవత్సరాలు వర్షము కురవకుండ ఆగిపోయింది. తిరిగి ప్రార్థించినప్పుడు వర్షము కురిసింది. ప్రకృతి మీద అధికారముగల గొప్ప ప్రవక్త ఒక స్త్రీకి భయపడి పారిపోతున్నాడు.

**'తాను ఒక దినప్రయాణము అరణ్యములోనికి పోయి యొక బదరీవృక్షముక్రింద కూర్చుండి, మరణాపేక్షగలవాడై – యెహోవా, నా పితరులకంటె నేను ఎక్కువవాడను కాను; ఇంతమట్టుకు చాలును, నా ప్రాణము తీసికొనుము అని ప్రార్థనచేసెను.'**

– 1రాజులు 19:4

అంత గొప్ప ప్రవక్త ఇక చాలు నా ప్రాణము తీసుకోమని ప్రార్థన చేస్తున్నాడు. కాని దేవుని దూత అతని యొద్దకు వచ్చి ఆహారము ఇచ్చి అతనిని బలపరచి నీ శక్తికి మించిన ప్రయాణము నీకు సిద్ధముగా ఉంది. భయపడకుమని అభయమిచ్చి, ధైర్యపరుస్తాడు. ఒక్క పూట ఆహారము వలన 40 దినములు ప్రయాణము చేయడానికి దేవుడు శక్తి నిచ్చాడు. నిన్ను బట్టి కాదు నీలోనున్న దేవుని బట్టి ధైర్యము తెచ్చుకొని ముందుకు సాగాలి. నా ప్రాణము తీసుకో, చస్తే బాగుండు అని పిరికివారే అంటారు. అలాంటి పిరికి మాటలు పలుకకుండ నీ దేవుడెంత గొప్పవాడు, ఆయన శక్తి ఎంత గొప్పదో తలచుకొని అట్టి దేవుని కలిగిన నీవు ధైర్యముగా ఉండాలి. పిరికితనమును తొలగించుకోవాలి.

# క్రీస్తు రాకడ మహోత్సవములు మరియు ప్రపంచ ప్రార్థనా దినం




**విశాఖపట్నం, జూన్ 4 :** ప్రతియేటా నిర్వహించే ప్రపంచ ప్రార్థనా దినం ఈ యేడాదీ నిర్వహించబడింది. రెవ.రాజన్ చాకో మరియు తదితరులు సందేశమిచ్చారు. 4వ తేదీన జరిగిన ప్రార్థనా దినంలో పారిశ్రామిక గాజువాకలో జరిగే కార్యక్రమాలకు అన్ని


బిషప్ ఎం.మోహనరావు


రెవ.రాజన్ చాకో (చెన్నై)


రెవ.డి.యస్.ఎన్.రాజు


రెవ.ఎం.శుభాకర్


పాస్టర్ అద్దెపల్లి రవిబాబు

విధాలా సహకరించే రెవ.డి.యస్.ఎన్.రాజు ఈ కార్యక్రమాన్ని ఆద్యంతం పర్యవేక్షించారు. విశాఖలో

సిటీ, గాజువాక, ఆరిలోవ, తదితర ప్రాంతాల్లో ప్రార్థన నిర్వహించారు. గాజువాకలో ప్రార్థనా దినంతోబాటు క్రీస్తురాకడ సభలూ నిర్వహించారు. ప్రార్థనా దినానికి ముందు 3 రోజులు క్రీస్తురాకడ సభల్లో చెన్నైకి చెందిన ప్రాంతమైన గాజువాక పాస్టర్లు పాల్గొని ప్రార్థించారు. బిషప్ ఎం.మోహనరావు ముఖ్యులై ఈ కార్యక్రమాన్నంతా జరిపారు. రెవ.ఎం. శుభాకర్, రెవ.ఆనంద రావులు నిర్వహించిన ఈ కార్యక్రమం సజావుగా సాగింది. జరిగిన 'ప్రపంచ ప్రార్థనా దినం' కార్యక్రమాలన్నిట్లోకి మిన్నగా జరిగింది గాజువాక కార్యక్రమమేనని స్థానిక విశ్వాసులు దేవుని మహిమపరచారు. కార్యక్రమంలో పాస్టర్ అద్దెపల్లి రవిబాబు, ప్రొ.శామ్ కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

నాడు ప్రొద్దుట్నుంచే మేఘావృతమైంది పట్టణం. అది కార్యక్రమానికి అంతరాయం కల్గిస్తుందన్న మీమాంసలో కొట్టుమిట్టాడిన విశ్వాసులకు బిషప్ ఎం.మోహనరావు, రెవ.డి.ఎస్.ఎన్.రాజు, రెవ.ఎం.శుభాకర్‌లు ఇది ప్రభువు కార్యక్రమం, దాని సంగతి ఆయనే చూసుకొంటారు అన్న భరోసా నిచ్చారని తెలిసింది. బిషప్ ఎం.మోహనరావు అన్నట్లుగానే ఏ అంతరాయం లేకుండా కార్యక్రమం జరిగిందని విశ్వాసులు సంతోషించారు.

## రెవ.డా.ఈలి జార్జిరాజు
# జ్ఞాపకార్థ కూడిక



**విశాఖపట్నం, మద్దిల పాలెం :** మరణమప్పుడూ ప్రభుసేవకై ప్రయాణం లోనే ఉన్న రెవ.డా.ఈలి మెషెక్ జార్జిరాజు జ్ఞాపకార్థ కూటమిని కుటుంబీకులు 'హెబ్రోన్ హౌస్ ఆఫ్ వర్షిప్' సంఘములో జరిపారు. రెవ.జార్జిరాజు వ్యవస్థాపకులుగా స్థాపించ బడిన 'హెబ్రోన్ హౌస్ ఆఫ్ వర్షిప్' మంగాపురం కాలనీలో సేవలందిస్తుండగా దాని బ్రాంచీలు జిల్లాలు దాటాయి.

సేవకులను, విశ్వాసులను దేవుని సేవలో బలపర్చే విధానం రెవ.జార్జిరాజును చూసి నేర్చుకునేవారమని కూటమిలో పాల్గొన్న సేవకులు సాక్ష్యమిచ్చారు. కొందరైతే ఆయన క్రమశిక్షణకు మారుపేరని, ఏమాత్రం ఆలస్యమైనా ఒప్పుకునేవారు కారని, కోపంతో మాట్లాడ్డం మానేసేవారని చెప్పారు. అలా కోప్పడినా ఆ కోపం కొంతసేపే ఉండేదని, ఆ తర్వాత అదేమీ తెలియనట్లే పలకరిస్తూ ఆప్యాయంగా ఆదరించేవారని ఆయన గురించి చెప్పుకొచ్చారు. ఎవరేచిన్న సహకారమందించినా వెంటనే తగుసొమ్ము ఇచ్చేసేవారని, తీసుకోకుంటే ఒప్పుకునే వారు కాదని, బలవంతంగా ఆ సొమ్ముని మా జేబులో పెట్టేసేవారని డా.ఎం.ఆర్.జేమ్స్ తెలిపారు. బిషప్ ఎం.మోహనరావు మాట్లాడుతూ రెవ.జార్జిరాజు సేవలో ఎందరికో మాదిరన్నారు. ఆయనతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఆ సమయాన ఆయన ముఖంలో ఎంతో వేదన కనిపించింది. అది వారివురి ఆప్యాయతకు అద్దంపట్టింది. అది చూసినవారు వారివురి మధ్య ఎంత గాఢమైన స్నేహముండేదో అని వారిని గురించి చర్చించుకున్నారు.

వాక్యమందించిన రెవ.డా.నక్కా కృపారావు రెవ.జార్జిరాజు సేవల్ని మరోసారి గుర్తుచేస్తూ వాక్యమందించారు. కుటుంబానికి ఆదరణకరమైన మాటలతో బలపర్చారు. అలాగే, 'క్రైస్తవనాడు' పేపర్లో వచ్చిన 'పనికిమాలిన డాక్టరేట్లు...' ఆర్టికల్‌పై స్పందిస్తూ తాను పొందిన డాక్టరేట్ 'థీసిస్ సబ్‌మిట్' చేసి పొందిందన్నారు. ఆయాచితంగా ఇచ్చిన పనికిమాలిన డాక్టరేట్ కాదన్నారు.. 'క్రైస్తవనాడు' రాతల్నిబట్టి!

రెవ.డా.ఈలి మెషెక్ జార్జిరాజు అప్పగించి వెళ్లిన సేవను అల్లుడు రెవ.జాన్ సుధాకర్, మేరీజాన్ దంపతులు నడుపుతున్న విధానం మమ్మల్ని ఆశ్చర్య పరుస్తుందని రెవ.జార్జిరాజును ఎరిగినవారంటున్నారు.


బిషప్ ఎం.మోహనరావు



రెవ.డా.నక్కాకృపారావు


డా.ఎం.ఆర్.జేమ్స్


రెవ.రాయ్ థియోఫిలస్


రెవ.జాన్ సుధాకర్, శ్రీమతి మెర్సీ జాన్ దంపతులు

తండ్రిని పోలి సేవలో ముందుకెళ్తున్న తనయ అన్న సాక్ష్యాన్ని డా.జార్జిరాజు కుమార్తె మెర్సీజాన్ పొందితే, ఓపక్క ఉద్యోగం చేస్తూ, సేవకు అన్ని విధాలా సహకారమందిస్తూ, పాస్టరుగా సంఘాన్ని సాకుతూ, భర్తగా మెర్సీజాన్‌కు అండగా నిలుస్తూ, రెవ.జార్జిరాజు అప్పగించి వెళ్లిన సేవను నమ్మకంగా ముమ్ముందుకు తీసుకెళ్తున్న మా కాపరి రెవ.సుధాకర్ అంటే మాకు వల్లమాలిన అభిమానమంటుంటారు విశ్వాసులు. విశాఖలో పెద్దలు, సేవకులు సహితం రెవ.జార్జిరాజు కుమార్తె మెర్సీజాన్, అల్లుడు జాన్ సుధాకర్ సేవలను కొనియాడుతుంటారు. వారు సేవకు సహకరించుటలో ముందుంటారన్న సాక్ష్యాన్ని కలిగున్నారు. అందుక్కారణం - కడవరకూ సేవలోనే తరించిన రెవ.డా.ఈలి మెషెక్ జార్జిరాజు అని చెప్పక తప్పదు! కార్యక్రమంలో రెవ.జార్జిరాజు అన్నయ్య కుమారుడైన రెవ.రాయ్ థియోఫిలస్ పాల్గొని చిన్నాన్నను స్మరించుకున్నారు.


రెవ.ఎ.యం.అబ్రహాం

**తెలంగాణలో హైద్రాబాద్, సంగారెడ్డి తదితర అనేక ప్రాంతాల్లో సేవ చేస్తున్న రెవ.ఎ.యం.అబ్రహాం గారు 'అపొస్తులుల కార్యములు', 'ప్రకటన గ్రంథం'పై రాసిన ఆశ్చర్యకర వివరణలు జులై నుంచి పాఠకులు చదువగలరు.. వాటిపై తమ స్పందనలూ తెలుపగలరు.** - ఎడిటర్






Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9866113513. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.